



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 49 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 26 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 49 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 26 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ‘మొంథా’ తుపాను వస్తోంది...
# అప్రమత్తంగా ఉండండి
## సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

- ‘మొంథా’ తుపాను ముప్పుతో ఏపీకి రెడ్ అలెర్ట్ జారీ
- అధికారులతో సీఎం చంద్రబాబు అత్యవసర టెలీకాన్ఫరెన్స్
- ఈ నెల 28న కాకినాడ వద్ద తీరం దాటనున్న తుపాను
- గంటకు 110 కి.మీ వేగంతో పెనుగాలులు వీచే అవకాశం
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం
- తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై ‘మొంథా’ తుపాను విరుచుకుపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. యూఏఈ పర్యటన నుంచి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, తుపాను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేశారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలెర్ట్‌ను ప్రస్తావిస్తూ, ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో తుపాను ప్రభావం రాష్ట్రంపై తీవ్రంగా ఉంటుందని సీఎం తెలిపారు. ముఖ్యంగా ఈ నెల 28వ తేదీ సాయంత్రం కాకినాడ సమీపంలో ‘మొంథా’ తీవ్ర తుపానుగా తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని అంచనా వేస్తున్నట్లు వివరించారు. దీని ప్రభావం శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకు ఉంటుందని, 80 నుంచి 100 మిల్లీమీటర్ల మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఇప్పటి నుంచే సమగ్ర సన్నాహక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. “ఈ విపత్తు సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటం కంటే ముఖ్యమైనది ఏదీ లేదు. ప్రతి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి. తక్షణమే సహాయక చర్యలు చేపట్టేందుకు అవసరమైన వనరులను సమకూర్చుకోవాలి” అని చంద్రబాబు నిర్దేశించారు. తీరప్రాంత ప్రజలకు తుఫాన్ తీవ్రతపై అవగాహన కల్పించి, వారిని సురక్షిత ప్రాంతాలకు,

వివరాలు 2లో..



## పూర్తి విశ్వాసంతో తిరిగి వస్తున్నా

- మంత్రి నారా లోకేశ్ ఏడు రోజుల ఆస్ట్రేలియా పర్యటన ముగింపు
- నాలుగు నగరాల్లో విశ్వవిద్యాలయాలు, పరిశ్రమల ప్రతినిధులతో భేటీ
- 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని స్పష్టీకరణ
- క్రీడలను కూడా ఆర్థిక వనరుగా మార్చే అవకాశం ఉందన్న లోకేశ్
- ఏపీకి ప్రయోజనకరమైన భాగస్వామ్యాలు వస్తాయని ధీమా వ్యక్తం
- నైపుణ్యాభివృద్ధి, ఆర్ అండ్ డీ రంగాలపై ప్రత్యేక దృష్టి

పెన్ పవర్ డెస్క్:ఏపీ ఐటీ, మానవ వనరులు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తన ఏడు రోజుల ఆస్ట్రేలియా పర్యటనను విజయవంతంగా ముగించారు. నాలుగు నగరాల్లో సాగిన ఈ పర్యటన రాష్ట్రానికి ఎంతో ఫలవంతంగా సాగిందని, త్వరలోనే కీలక భాగస్వామ్యాలు కుదరనున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ పర్యటన ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకున్నానని,

వివరాలు 2లో..

## కరూర్ బాధితులను కలవనున్న విజయ్..
### రిసార్ట్‌లో 50 గదులు బుక్



టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో విజయ్ బాధిత కుటుంబాలను

వివరాలు 2లో..

## వైకాపా అక్రమాలన్నింటినీ బయటకు తీస్తాం



విజయవాడ: వైకాపా అక్రమాలన్నింటినీ బయటకు తీస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి డేటా సెంటర్ అంటే ఏంటో కూడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం

వివరాలు 2లో..

## కర్నూలు బస్సు ప్రమాదంలో వీడిన మిస్టరీ

- బైక్ వెనుక కూర్చున్న ఎర్రిస్వామి అనే యువకుడ్ని ప్రశ్నించిన పోలీసులు
- బైక్‌ను బస్సు ఢీకొట్టలేదని తేలిన వైనం
- ముందుగా బైక్ స్కిడ్ అయి డివైడర్‌ను ఢీకొట్టిందని నిర్ధారణ
- కిందపడిన బైక్‌ను బస్సు ఈడ్చుకెళ్లడంతో మంటలు చెలరేగాయి
- ప్రమాదంలో 19 మంది మృతి చెందినట్లు హోంమంత్రి ప్రకటన




కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం వెనుక ఉన్న మిస్టరీ వీడింది. తొలుత ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, బైక్‌ను నేరుగా ఢీకొట్టడం వల్లే మంటలు చెలరేగాయని భావించగా, పోలీసుల దర్యాప్తులో అది తప్పని తేలింది. బైక్‌పై వెనుక కూర్చుని ప్రయాణిస్తూ స్వల్ప గాయాలతో బయటపడిన ఎర్రిస్వామిని పోలీసులు ప్రశ్నించడంతో అసలు వాస్తవాలు

వివరాలు 2లో..

## ఒక్క జిల్లాలోనే 222 టన్నుల బంగారం..
## రాజస్థాన్‌లో బయటపడ్డ కొత్త గనులు!

- రాజస్థాన్‌లో వెలుగుచూసిన భారీ బంగారు నిల్వలు
- బన్స్‌వారా జిల్లాలో మూడో బంగారు గని గుర్తింపు
- సుమారు 222 టన్నుల స్వచ్ఛమైన బంగారం లభించే అవకాశం
- దేశ డిమాండ్‌లో 25 శాతం తీర్చగలదని అంచనా
- బంగారంతో పాటు ఇతర ఖనిజాలు కూడా లభించే ఛాన్స్



దేశంలో అత్యధిక ఖనిజ సంపద కలిగిన రాష్ట్రాల్లో ఒకటైన రాజస్థాన్, ఇప్పుడు బంగారు నిల్వల విషయంలో మరోసారి వార్తల్లో నిలిచింది. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతమైన బన్స్‌వారా జిల్లాలో భారీగా బంగారు నిక్షేపాలు ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు.

వివరాలు 2లో..

## కోటి కాదు.. నియోజకవర్గానికి రూ. 5 కోట్లు అడిగా:
## టీడీపీతో పొత్తుపై జడ శ్రావణ్ సంచలన వ్యాఖ్యలు



- టీడీపీని నియోజకవర్గానికి రూ. 5 కోట్లు, 5 సీట్లు అడిగింది నిజమే
- ఇది రాజకీయ ప్రక్రియలో భాగమేనని వెల్లడి
- చంద్రబాబు అరెస్ట్, బీజేపీ-జనసేన రావడంతో మమ్మల్ని పక్కనపెట్టారు
- 2029 నాటికి 15 లక్షల ఓటు బ్యాంకు సాధించడమే లక్ష్యం
- వ్యతిరేక గళాలను అణచివేయడం కూటమి ప్రభుత్వానికి తగదు
- రాజకీయంగా కుదిరితే జగన్‌తోనూ కలిసి పనిచేస్తా

జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు, న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ సంచలన విషయాలు వెల్లడించారు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీతో పొత్తు కోసం తాను నియోజకవర్గానికి కోటి రూపాయలు కాదు, ఏకంగా ఐదు కోట్ల రూపాయలతో పాటు ఐదు అసెంబ్లీ సీట్లు డిమాండ్ చేశానని ఆయన అంగీకరించారు. ఓ యూట్యూబ్ చానెల్‌కు ఇచ్చిన

వివరాలు 2లో..

## తెలంగాణకు భారీ వర్ష సూచన...
### ఐదు రోజుల పాటు అలర్ట్



- తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు
- ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కి.మీ వేగంతో గాలులు
- అక్టోబర్ 27 నుంచి పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
- నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన
- పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో ఆర్టీఏ మెరుపు దాడులు..
## ప్రైవేట్ బస్సులపై కొరడా.. పలు బస్సుల సీజ్

- కర్నూలు బస్సు అగ్నిప్రమాదం నేపథ్యంలో ఆర్టీఏ అప్రమత్తం
- హైదరాబాద్ వ్యాప్తంగా ప్రైవేట్ ట్రావెల్స్‌పై ముమ్మర తనిఖీలు
- బండ్లగూడలో 12 బస్సులపై కేసులు, 8 వాహనాల సీజ్



కర్నూలులో జరిగిన బస్సు అగ్ని ప్రమాదం ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్ వ్యాప్తంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పలు వాహనాలపై కేసులు నమోదు చేయడంతో పాటు

వివరాలు 2లో..

## నవీన్ యాదవ్ గల్లీల బిడ్డ..
## గడీల బిడ్డ కాదు



నవీన్ యాదవ్ గడీల బిడ్డ కాదు..గల్లీల బిడ్డ, గరీబోళ్ల బిడ్డ అని అన్నారు మంత్రి సీతక్క. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా జూబ్లీహిల్స్ లో ఎన్నికల ప్రచారం చేశారు.

వివరాలు 2లో..

## కాకినాడ దిశగా ‘మొంథా’ తుపాను...
## కలెక్టర్ సూచనతో పవన్ కల్యాణ్ పర్యటన వాయిదా!

- బంగాళాఖాతంలో మొంథా తుపాను
- కాకినాడ సమీపంలో తీరం చేరే అవకాశం
- జిల్లా కలెక్టర్ తో పవన్ కల్యాణ్ టెలీకాన్ఫరెన్స్
- తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశం
- ఏలేరు ఆయకట్టు రైతులను ముందుగానే హెచ్చరించాలని సూచన



బంగాళాఖాతంలో ఏర్పడిన ‘మొంథా’ తుపాను కాకినాడ సమీపంలో తీరాన్ని తాకే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యం లో జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా

వివరాలు 2లో..



## మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి... అక్కడ మేం అత్యాధునిక విమానాశ్రయం నిర్మిస్తాం

“గత పదేళ్లలో దేశంలో ఎన్నో విమానాశ్రయాలను నిర్మించాం. ఈ విషయంలో మేం నిపుణులమయ్యాం. మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి, మేం అక్కడ అత్యాధునిక విమానాశ్రయాన్ని నిర్మిస్తాం” అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా

వివరాలు 2లో..

- ఢిల్లీలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు
- 2047 నాటికి దేశంలో 350 విమానాశ్రయాలే లక్ష్యమని వెల్లడి
- AI-171 విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని స్పష్టీకరణ
- దేశంలోనే తొలిసారిగా విమానం బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేశామని ప్రకటన

# ఎడిటర్ వ్యూ

## బాలయ్య ఒంటరి

నందమూరి బాలకృష్ణ కేవలం సినీ హీరో మాత్రమే కాదు. సాక్షాత్తూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ తనయుడు. హిందూపురం శాసనసభ్యుడు. మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరిబాలకృష్ణకు టీడీపీ నేతలు అండగా నిలవడం లేదా? అంటే లేదనే అంటున్నారు. అందులోనూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు నందమూరి బాలకృష్ణ వియ్యంకుడు. అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ కు పిల్లనిచ్చిన మామ. ఇన్ని ట్యాగులున్న బాలయ్యకు అండగా నిలబడేందుకు టీడీపీలో ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడంపై నందమూరి బాలకృష్ణ అభిమానుల్లో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. టీడీపీలోనూఅదే చర్చ నడుస్తుంది. కారణమయ్యాయటఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో... ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నందమూరి బాలకృష్ణ అప్పట్లో రాజకీయాల్లో కలకలం రేపాయి. జగన్ ను సైకోగాడంటూ.. చిరంజీవిపైనవ్యాఖ్యానించడంతో కూటమి పార్టీల్లోనే ఇబ్బందులు వచ్చే అవకాశముందని భావించి చంద్రబాబు అలెర్ట్ అయ్యారు. హైదరాబాద్ లో ఆరోగ్యం బాగాలేక నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ వద్దకు వెళ్లిపరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేత అసెంబ్లీలో తాను చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించి కొంత నష్ట నివారణ చర్యలు చేపట్టారు. అప్పుడు కూడా నందమూరి బాలకృష్ణకుఅండగా నిలుస్తూ ఎవరూ మాట్లాడలేదు. ఒక్క సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాత్రమే బాలకృష్ణకు అండగా నిలిచారు... తాజాగా నందమూరి బాలకృష్ణపై వైసీపీ అధినేత జగన్ సంచలన వ్యాఖ్యలుచేశారు. అసెంబ్లీకి బాలకృష్ణ తాగి వచ్చాడంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు బాలయ్య ఫాన్స్ ను ఆగ్రహానికి గురి చేశాయి. కల్తీ మద్యం పైన, ఇతర విషయాలపై జగన్ మాట్లాడిన వాటికి మాత్రం మంత్రులు, టీడీపీ నేతలురియాక్ట్ అయ్యారు కానీ, బాలకృష్ణ వ్యవహారంలో మాత్రం ఎవరూ వేలు పెట్టే సాహసం చేయలేదు. నందమూరి బాలకృష్ణపై అంతటి తీవ్రస్థాయిలో కామెంట్స్ చేస్తే ఎందుకు టీడీపీ నేతలు అండగా నిలబడలేదన్నదిబాలకృష్ణ ఫ్యాన్స్ మాత్రం వర్రీ అవుతున్నారు. నందమూరి బాలకృష్ణ పార్టీ కోసం ఇంత కష్టపడుతున్నప్పటికీ ఆయనను విమర్శించినా ఏ ఒక్కరూ రియాక్ట్ కాకపోవడం వెనక బలమైన కారణం ఉండి ఉంటుందంటున్నారు. చంద్రబాబు, లోకేశ్ విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత మాత్రమే దీనిపై క్లారిటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.మద్యం తాగొచ్చారా...

బాలకృష్ణ గురించి చెప్పనవసరం లేదు. ఆయన తన మనసులో ఉన్న మాటనే చెబుతారు. ఏది ఉంచుకోరు కూడా. మొన్నటికి మొన్న జగన్మోహన్ రెడ్డిని అసెంబ్లీలోనే ఉతికి ఆరేశారు. వాడు సైకో గాడు అంటూ చాలాతేలిగ్గా తీసుకొని మాట్లాడారు. సినీ పరిశ్రమను అగౌరవపరిచారు అంటూ చెప్పే క్రమంలో చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో.. జగన్మోహన్ రెడ్డి పై బాలకృష్ణ కామెంట్స్ పక్కకు వెళ్లిపోయాయి. అయితే బాలకృష్ణను

మాత్రం జగన్మోహన్ రెడ్డి మరిచిపోలేకపోతున్నారు. తనను సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకోవడాన్ని తట్టుకోలేకపోతున్నారు. జగన్ ఇటీవల ప్రెస్ మీట్ లో అది స్పష్టంగా తెలుస్తోంది. బాలకృష్ణ అసెంబ్లీకి తాగివచ్చాడు అంటూ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా బాలకృష్ణపై ఏ రేంజ్ లో ఆయనకు కోపం ఉందో అర్థం అవుతుంది.జగన్మోహన్ రెడ్డి నందమూరి బాలకృష్ణకు పెద్ద అభిమాని అని అంతా చెబుతారు.రాజకీయాల్లోకి రాక మునుపు బాలకృష్ణ అభిమాన సంఘం ప్రతినిధిగా ఉండేవారని ఒక ప్రచారం ఉంది. పైగా బాలకృష్ణ విషయంలో రాజశేఖర్ రెడ్డి సాయం చేశారని.. జగన్మోహన్ రెడ్డికి సాఫ్ట్ కార్నర్ ఉందని వైసీపీ నేతలుతరచూ చెబుతుంటారు. కానీ మొన్నటి అసెంబ్లీ ఎపిసోడ్లో బాలకృష్ణ సినిమాల్లో విలన్లపై డైలాగ్ కొట్టినట్టే.. జగన్మోహన్ రెడ్డిని ఇచ్చి పడేశారు. ఎవడు ఆ సైకో గాడా అంటూ తేలిగ్గా మాట్లాడారు. సినీ పరిశ్రమ పెద్దలు నాటిసీఎం జగన్ ను తనను రమ్మన్నారని.. కానీ తాను వెళ్లలేదని.. ఆ సైకో గాడిని కలిసేందుకు తనకు ఇష్టం లేదని తేల్చి చెప్పినట్లు చెప్పారు బాలకృష్ణ. ఎవరో వెళితే జగన్ తగ్గారన్నది తప్పు అని.. అందులో ఎంత మాత్రంనిజం లేదని తేల్చి చెప్పారు. దీంతో మెగాస్టార్ చిరంజీవి పై బాలకృష్ణ ఏదేదో అన్నారని సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. చిరంజీవి స్పందించడంతో అదే హైలెట్ అయింది.అయితే అదే రోజు శాసనసభకు బాలకృష్ణమందు తాగి వచ్చారని తాజాగా ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి. మద్యం తాగి వచ్చిన వ్యక్తికి శాసనసభలో అనుమతిస్తారా? అంటూ విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. దీంతో బాలకృష్ణ వ్యాఖ్యలతో జగన్మోహన్ రెడ్డిహర్ట్ అయినట్లు తెలుస్తోంది. వాస్తవానికి బాలకృష్ణ ఎపిసోడ్ లో చిరంజీవి ద్వారా పొలిటికల్ మైలేజీ పొందాలని వైసీపీ భావించింది. కానీ ఆ ప్రయత్నాలు పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇటీవల కందుకూరు నియోజకవర్గంలోజరిగిన హత్యను సైతం అలానే వినియోగించుకోవాలని చూశారు. కమ్మ, కాపు కులాల మధ్య.. నేతల మధ్య.. వ్యక్తుల మధ్య ఏ చిన్నపాటి పరిణామాలు జరిగిన తమకు అనుకూలంగా మలుచుకోవాలని చూస్తోందివైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది జగన్ మాటల్లో సైతం అర్థమవుతోంది. కమ్మ సామాజిక వర్గం పై ఆశలు వదులుకున్న జగన్ ఇప్పుడు కాపుల విషయంలో మాత్రం జాగ్రత్త పడుతున్నారు. అందుకే మరోసారి బాలకృష్ణఎపిసోడ్ను గుర్తుచేసి చిరంజీవి అభిమానులను, కాపు సామాజిక వర్గం అభిమానాన్ని పొందాలని ప్రయత్నిస్తున్నారు. అయితే జగన్ చేసిన వ్యాఖ్యలపై బాలకృష్ణ ఎలా స్పందిస్తారో చూడాలి.

## హైదరాబాద్‌లో ఆర్టీఏ మెరుపు దాడులు.. ప్రైవేట్ బస్సులపై కొరడా.. పలు బస్సుల సీజ్

- మొదటి పేజి తరువాయి

కొన్నింటిని సీజ్ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలతో ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు బెంబేలెత్తారు. రంగారెడ్డి జిల్లా బండ్లగూడ, వనస్థలిపురం ప్రాంతాల్లో ఆర్టీఏ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 60కి పైగా వాహనాలను తనిఖీ చేయగా, నిబంధనలు పాటించని 12 బస్సులపై కేసులు నమోదు చేశారు. సరైన పత్రాలు, భద్రతా ప్రమాణాలు లేని 8 బస్సులను అక్కడికక్కడే సీజ్ చేసి సమీప పోలీస్ స్టేషన్‌కు తరలించారు.మరోవైపు సంగారెడ్డి జిల్లా ముత్తంగి ఓఆర్ఆర్ ఎగ్జిట్-3 వద్ద, రాజేంద్రనగర్ పరిధిలోని గగన్‌పహాడ్ వద్ద కూడా అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్ వస్తున్న బస్సులను ఆపి సోదాలు నిర్వహించారు. బస్సుల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు, మెడికల్ కిట్ల లభ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎల్బీనగర్‌లోని చింతలకుంట వద్ద కూడా పలు వాహనాలపై కేసులు నమోదు చేశారు.

ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీలు రాబోయే రోజుల్లోనూ కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు.

## పూర్తి విశ్వాసంతో తిరిగి వస్తున్నా

- మొదటి పేజి తరువాయి

చర్చలు ఫలించి ఏపీకి మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.ఆస్ట్రేలియా పర్యటన ముగిసిన సందర్భంగా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "విశ్వవిద్యాలయాలు, ప్రముఖ పరిశ్రమలు, ఇండియా-ఆస్ట్రేలియా కౌన్సిళ్లు, సీఫుడ్ వాణిజ్య సంస్థలు, క్రీడా సముదాయాల ప్రతినిధులతో సమావేశమయ్యాను. ఈ పర్యటన ఎంతో లోతైన అవగాహనను ఇచ్చింది" అని వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని, అందుకు అనుగుణంగా మానవ వనరులను బలోపేతం చేయడం, పరిశోధన-అభివృద్ధి (ఆర్ అండ్ డీ) రంగాన్ని ప్రోత్సహించడం, నైపుణ్యం గల యువతను తయారు చేయడం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ పర్యటనలో క్రీడారంగానికి ఉన్న ఆర్థిక ప్రాధాన్యతను కూడా గుర్తించినట్లు లోకేశ్ తెలిపారు. క్రీడలను కేవలం వినోదంగానే కాకుండా, బలమైన ఆర్థిక కార్యకలాపాలుగా మార్చడంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియాలో జరిపిన చర్చలు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు అర్థవంతమైన భాగస్వామ్యాలుగా మారతాయనే పూర్తి విశ్వాసంతో తిరిగి వస్తున్నానని లోకేశ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి... అక్కడ మేం అత్యాధునిక విమానాశ్రయం నిర్మిస్తాం

- మొదటి పేజి తరువాయి

వ్యక్తం చేశారు. శనివారం నాడు ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆధునీకీకరించిన టెర్మినల్ 2ను ఆయన ప్రారంభించారు. కాగా, విస్తరణ పనుల కోసం ఏప్రిల్ 2025 నుంచి మూసివేసిన ఈ టెర్మినల్, ఆదివారం తిరిగి కార్యకలాపాలు ప్రారంభించనుంది.ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, భారత విమానయాన రంగంలో రాబోయే రోజుల్లో భారీ విస్తరణ చేపట్టనున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశంలో విమానాశ్రయాల సంఖ్యను 350కి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 164 విమానాశ్రయాలు పనిచేస్తున్నాయని, రానున్న రెండు దశాబ్దాల్లో మరో 200 ఎయిర్‌పోర్ట్‌లను నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నామని మంత్రి వివరించారు. "విమానాశ్రయాలను నిర్మించడం ఇప్పుడు పెద్ద సవాల్ కాదు, భారత్‌కు మరిన్ని విమానాలను తీసుకురావడం ఎలా అనేదే అసలైన సవాల్" అని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ఏవియేషన్ హబ్‌గా మార్చే బృహత్తర ప్రణాళికలో టెర్మినల్ 2 ఆధునీకీకరణ ఒక కీలకమైన ముందడుగు అని పేర్కొన్నారు.

ఢిల్లీ విమానాశ్రయంపై ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగిన నేపథ్యంలో, దీని సామర్థ్యాన్ని 120 మిలియన్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. టెర్మినల్ 2 విస్తరణతో సుమారు 15 మిలియన్ల సీట్ల సామర్థ్యం పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక '100 మిలియన్ ప్లస్' క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా కేవలం ఆరు విమానాశ్రయాలకు మాత్రమే ఈ ఘనత ఉంది. AI-171 విమాన ప్రమాదంపై అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, దీనిపై 'సమగ్ర దర్యాప్తు' జరుగుతోందని, దానికి కచ్చితమైన కాలపరిమితి చెప్పలేమని అన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (%ూూా×దీ%) అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు చేస్తోందని వివరించారు. ఇదే సమయంలో, ప్రమాదానికి గురైన విమానం బ్లాక్ బాక్స్‌ను తొలిసారిగా భారత్‌లోనే డీకోడ్ చేశామని, ఇది దేశీయంగా సాధించిన ఒక పెద్ద సాంకేతిక విజయమని ఆయన వెల్లడించారు.

# కోటి కాదు.. నియోజకవర్గానికి రూ. 5 కోట్లు అడిగా

- మొదటి పేజి తరువాయి

ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు.ఇంటర్వ్యూలో.. "మీరు టీడీపీని 170 నియోజకవర్గాలకు కోటి చొప్పున అడిగారట కదా?" అని ప్రశ్నించగా "టీడీపీతో పొత్తు చర్చల సమయంలో నియోజకవర్గానికి కోటి కాదు, రూ. 5 కోట్లు, ఐదు సీట్లు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశాను. ఇది రాజకీయ ప్రక్రియలో భాగమే. ఐదేళ్లపాటు ప్రజల కోసం పోరాడిన మేము అసెంబ్లీలో ఉండాలనుకోవడంలో తప్పేముంది?" అని శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు. అయితే, చివరి నిమిషంలో చంద్రబాబు అరెస్ట్ కావడం, ఆ తర్వాత జనసేన, బీజేపీ కూటమిలోకి రావడంతో తమ లాంటి చిన్న పార్టీలను పక్కన పెట్టారని ఆయన వివరించారు.

భవిష్యత్ రాజకీయాలపై మాట్లాడుతూ, 2029 నాటికి బలమైన రాజకీయ శక్తిగా ఎదగడమే తన లక్ష్యమని తెలిపారు. "రాబోయే నాలుగేళ్లలో కనీసం 10 నుంచి 15 లక్షల ఓటు బ్యాంకును సాధించేందుకు కృషి చేస్తాం. అప్పుడు మా డిమాండ్లకు బలం చేకూరుతుంది. ప్రభుత్వాలను ప్రభావితం చేసే శక్తి మాకు వస్తుంది. మా వర్గం ప్రజల హక్కులను కాపాడటానికి అధికారం అవసరం" అని ఆయన పేర్కొన్నారు. రాజకీయంగా పరిస్థితులు అనుకూలిస్తే భవిష్యత్తులో జగన్ పార్టీతో కలిసి పనిచేయడానికైనా సిద్ధమేనని, అది ఆనాటి రాజకీయ సమీకరణాలపై ఆధారపడి ఉంటుందని అన్నారు.

ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా గత వైసీపీ ప్రభుత్వ బాటలోనే పయనిస్తోందని జడ శ్రావణ్ విమర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా

మాట్లాడే వారిపై, మీడియాపై కేసులు పెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. "గత ప్రభుత్వం చేసిన తప్పులనే మీరు కూడా పునరావృతం చేస్తే ప్రజలు మిమ్మల్ని కూడా క్షమించరు. కర్రు కాల్చి వాత పెట్టిన రోజున నిలువ నీడ లేకుండా పోతుంది" అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తే అది ప్రభుత్వాల మనుగడకే ప్రమాదమని ఆయన సూచించారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచన... ఐదు రోజుల పాటు అలర్ట్

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఐదు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని, కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదయ్యే సూచనలున్నాయని తెలిపింది. ఈ మేరకు శనివారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేసింది.

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, అక్టోబర్ 25న (శనివారం) రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. అక్టోబర్ 26న ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి.

అక్టోబర్ 27 నుంచి వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. '

అక్టోబర్ 28, 29 తేదీల్లో పెద్దపల్లి, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్‌తో పాటు పలు ఉమ్మడి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈదురు గాలులతో

కూడిన వర్షాలు రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో నమోదవుతాయని పేర్కొంది. అక్టోబర్ 30 తర్వాత వర్షాల తీవ్రత క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలిపింది.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం, విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రైతులు, ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, పాత భవనాలకు దూరంగా ఉండాలని సూచించింది. జిల్లా యంత్రాంగాలు అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.

# కర్నూలు బస్సు ప్రమాదంలో వీడిన మిస్టరీ

- మొదటి పేజి తరువాయి

వెలుగులోకి వచ్చాయి.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శివశంకర్, అతని స్నేహితుడు ఎర్రిస్వామి ఇద్దరూ బైక్‌పై లక్ష్మీపురం నుంచి రాత్రి 2 గంటలకు బయలుదేరారు. ఎర్రిస్వామిని ఇంటి వద్ద దించేందుకు శివశంకర్ తుగ్గలి బయల్దేరాడు. మార్గమధ్యంలో కియా షోరూం వద్ద ఓ పెట్రోల్ బంకులో ఇంధనం నింపుకున్నారు. రోడ్డుపైకి వచ్చిన కొద్దిసేపటికే వారి బైక్ అదుపుతప్పి స్కిడ్ అయింది. వేగంగా కుడివైపున ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరూ కిందపడిపోయారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్వల్ప గాయాలైన ఎర్రిస్వామి, రోడ్డుపై ఎగిరిపడిన తన స్నేహితుడిని, రోడ్డు మధ్యలో ఉన్న బైక్ ను పక్కకి తీయాలని అనుకున్నాడు. శివశంకర్‌ను రోడ్డు పక్కకు లాగేందుకు ఎర్రిస్వామి ప్రయత్నిస్తున్న సమయంలోనే, ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చింది. రోడ్డు మధ్యలో పడి ఉన్న వారి బైక్‌ను చాలాదూరం ఈడ్చుకెళ్లింది. దాంతో ఒక్కసారిగా నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. ఈ క్రమంలోనే బస్సు పూర్తిగా దగ్ధమైంది. బస్సు మంటల్లో చిక్కుకోవడం చూసిన ఎర్రిస్వామి భయపడి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లిపోయాడు.

కాగా, ఈ ఘోర దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనమైనట్లు రాష్ట్ర హోంమంత్రి అనిత నిన్న ప్రకటించిన విషయం విదితమే. మొదట ఇది రోడ్డు ప్రమాదంగా భావించినా, ఎర్రిస్వామి వాంగ్మూలంతో ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై స్పష్టత వచ్చింది.

# ఒక్క జిల్లాలోనే 222 టన్నుల బంగారం.. రాజస్థాన్‌లో బయటపడ్డ కొత్త గనులు!

- మొదటి పేజి తరువాయి

ఈ ఆవిష్కరణతో బన్స్‌వారా.. దేశానికి కొత్త స్వర్ణ రాజధానిగా మారే అవకాశం ఉంది. జిల్లాలోని ఘటోల్ తెహసీల్ పరిధిలోని కంకారియా గ్రామంలో ఈ నిల్వలను గుర్తించారు. ఇప్పటికే ఇక్కడ ఉన్న భుకియా, జగ్‌పురా గనుల తర్వాత ఇది మూడో అతిపెద్ద బంగారు గనిగా నిలవనుంది.భూగర్భ శాస్త్రవేత్తలు జరిపిన సర్వేల ప్రకారం, కంకారియా ప్రాంతంలో దాదాపు 3 కిలోమీటర్ల మేర బంగారు ఖనిజం విస్తరించి ఉన్నట్లు బలమైన ఆధారాలు లభించాయి. ఈ ప్రాంతంలో మొత్తం 940.26 హెక్టార్ల విస్తీర్ణంలో 113.52 మిలియన్ టన్నుల బంగారు ఖనిజం ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఖనిజాన్ని శుద్ధి చేసిన తర్వాత సుమారు 222.39 టన్నుల స్వచ్ఛమైన బంగారం లభించవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాజస్థాన్‌లో ఇప్పటివరకు వెలుగుచూసిన అతిపెద్ద బంగారు నిల్వల్లో ఇది కూడా ఒకటి కావడం గమనార్హం.కంకారియా-గారా ప్రాంతంలో బంగారంతో పాటు రాగి, నికెల్, కోబాల్ట్ వంటి ఇతర విలువైన ఖనిజాలు కూడా లభించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అన్ని అనుమతులు లభించి, మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభమైతే, భారతదేశంలో బంగారం తవ్వకాలు జరిపే అతికొద్ది రాష్ట్రాల జాబితాలో రాజస్థాన్ కూడా చేరుతుంది. అంతేకాకుండా, భవిష్యత్తులో దేశం మొత్తం బంగారం డిమాండ్‌లో 25 శాతం వరకు ఒక్క బన్స్‌వారా జిల్లా నుంచే సరఫరా చేసే సామర్థ్యం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ఇదిలా ఉండగా, గతంలో భుకియా-జగ్‌పురా మైనింగ్ బ్లాక్‌ల కోసం ప్రభుత్వం నిర్వహించిన వేలంలో గెలిచిన సంస్థ.. అవసరమైన హామీ మొత్తాన్ని జమ చేయడంలో విఫలమైంది. దీంతో ప్రభుత్వం ఆ లైసెన్స్‌ను రద్దు చేసింది. ప్రస్తుతం ఈ బ్లాక్‌ల కోసం మళ్లీ టెండర్ల ప్రక్రియ పూర్తి కాగా, నవంబర్ 3న బిడ్లను తెరవనున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక రెవెన్యూ వాటాను చెల్లించే సంస్థకు మైనింగ్ లైసెన్సును కేటాయించనున్నారు.

# నవీన్ యాదవ్ గల్లీల బిడ్డ.. గడీల బిడ్డ కాదు

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. బోరబండ సైట్ 3 లోని జ్యోతి నగర్ కాలనీలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్లో ప్రసంగించిన మంత్రి సీతక్క .. జూబ్లీహిల్స్ అభివృద్ధికి నవీన్ యాదవ్ గెలుపు చాలా అవసరం ఉందన్నారు. మూడుసార్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నా అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వం అని చెప్పారు. అందుకే పేదలకు ఉచితంగా బియ్యం, ఉచిత రవాణా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు సీతక్క అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగున్నర లక్షల మందికి ఇండ్లను మంజూరు చేశామన్నారు మంత్రి సీతక్క. జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలిస్తే పేదలకు ఇండ్లు వస్తాయన్నారు. పట్టణాలలో తక్కువ జాగా ఉన్నవాళ్లు ఇండ్లు కట్టుకునేందుకు రూల్స్ ను మార్చామ చెప్పారు. పట్టణాల్లో జి ప్లస్ వన్ విధానంలో ఇల్లు కట్టుకునేందుకు జీవో ఇచ్చాని చెప్పారు. మహిళల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతి మహిళను మహిళా సంఘంలో చేర్చుతున్నాం.. మహిళలకు 27 వేల కోట్ల బ్యాంకు రుణాలు ఇచ్చామని చెప్షరు. మహిళా సంఘాలకు ప్రమాద బీమా లోన్ బీమా కల్పిస్తున్నాం

అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ వాళ్లు ఏమి పని చేయలేదని ఫైర్ అయ్యారు పనిచేసే వ్యక్తిగి గుర్తించవ్వుచ్చు. నవీన్ పేరులోనే విన్ ఉందన్నా ఆయన పేరులోనే గెలుపు ఉం దన్నారు. ఆయన విజయం సాధించడం ఖాయమన్నారు. హస్తం గుర్తుకు ఓటు ఇస్తే సంక్షేమ పథకాలు వస్తాయిన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచిన ఉపయోగం లేదన్నారు సీతక్క. నవీన్ రెండుసార్లు ఓటమిపాలైన వెనుకడుగు వేయలేదన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉన్నాడని.. జూబ్లీహిల్స్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే నవీన్ యాదవ్ గెలవాలన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వానికి, జూబ్లీహిల్స్ ప్రజలకు మధ్య వారధిగా నవీన్ యాదవ్ సేవలందిస్తాడన్నారు. ఇల్లు కావాలంటే కాంగ్రెస్కు .. కన్నీళ్లు కావాలంటే బీఆర్ఎస్ కు ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ సమయంలో జూబ్లీహిల్స్ కు కావాల్సింది సెంటిమెంట్ కాదు.. డెవలప్మెంట్ అని అన్నారు సీతక్క. బీఆర్ఎస్ మాయమాటలకు మోసపోవద్దు..మోసపోతే గోసబడుతామని చెప్పారు. కాంగ్రెస్ కు ఓటేసి నవీన్ యాదవ్ అని గెలిపిస్తే అభివృద్ధి చేసే బాధ్యత తమదన్నారు. కొత్త ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, కొత్త రోడ్లు, కావాలంటే నవీన్ యాదవ్ కి ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు సీతక్క.

## 'మొంథా' తుపాను వస్తోంది... అప్రమత్తంగా ఉండండి

- మొదటి పేజి తరువాయి

పునరావాస కేంద్రాలకు తరలించే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. పరిస్థితులను బట్టి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే అధికారాన్ని కలెక్టర్లకే అప్పగించారు. అన్ని ప్రధాన, మధ్య తరహా జలాశయాల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని, నీటి విడుదలను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు స్పష్టం చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే ప్రభావిత ప్రాంతాలకు తరలించి, సహాయక చర్యలకు సిద్ధంగా ఉంచాలన్నారు. కాకినాడలో 'హాస్పిటల్ ఆన్ వీల్స్' సేవలను అందుబాటులో ఉంచాలని ప్రత్యేకంగా సూచించారు.

ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, నిత్యావసరాల పంపిణీ వంటి అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాలకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, క్షేత్రస్థాయిలో నష్ట నివారణ చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించారు.

## వైకాపా అక్రమాలన్నింటినీ బయటకు తీస్తాం

- మొదటి పేజి తరువాయి

చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని నాసిరకం బ్రాండ్లు అమ్మిన జగన్‌కు.. మద్యం గురించి నీతులు మాట్లాడే అర్హత లేదని తేల్చి చెప్పారు. విజయవాడలో ఉమ్మడి కృష్ణా జిల్లా కూటమినేతల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు అజెండాగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాన్ని కూటమి నేతలు ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గాల సమస్యలపై త్వరలో సీఎంని కలవాలని నిర్ణయించినట్లు తెలిపారు. మాజీ మంత్రులు పేర్ని నాని, జోగి రమేశ్‌ల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలన్నారు. ప్రజలు జగన్‌ని నమ్మే పరిస్థితిలో లేరని కొల్లు అన్నారు. కుటుంబంలో వచ్చినట్లే పార్టీలోనూ చిన్న చిన్న గొడవలు రావడం సహజమని, తిరువూరు విషయాన్ని ముఖ్యమంత్రి చూసుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## కరూర్ బాధితులను కలవనున్న విజయ్.. రిసార్ట్‌లో 50 గదులు బుక్

- మొదటి పేజి తరువాయి

కలవనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. సోమవారం (అక్టోబర్ 27) చెన్నై సమీపంలోని రిసార్టులో వారిని పరామర్శించనున్నారు.

అందుకోసం టీవీకే పార్టీ రిసార్టులో 50 గదులను బుక్ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దాంతో ఒక్కో బాధిత కుటుంబాన్ని వ్యక్తిగతంగా కలిసి సంతాపం తెలియజేస్తారని తెలుస్తోంది. వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించేందుకు ప్రభుత్వం అనుమతించకపోవడంతో ఈ ఏర్పాటు చేసినట్లు పార్టీ పేర్కొంది. "మేం వేదిక వద్దకు చేరుకోవడానికి వారు మాకు బస్ బుక్ చేశారు. మాలో చాలామంది వెళ్తున్నాం" అని బాధిత కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి మీడియాకు వెల్లడించారు.కరూర్‌లో విజయ్ నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది (%ఖుతీబతీ శ్ఖుఎజూవనవ%). ఈ ఘటనకు సంబంధించి టీవీకేకు సంబంధించిన కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ విజయ్ పార్టీ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దీన్ని తొలుత వ్యతిరేకించిన న్యాయస్థానం.. ఆ తర్వాత సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. మరోవైపు.. ప్రామాణిక నిర్వహణ విధాన నిబంధనలు (%ూూూ%) రూపొందించేవరకు హైవేలపై ఏ రాజకీయ పార్టీ సభలకు పోలీసులు అనుమతివ్వరని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది.

### కాకినాడ దిశగా 'మొంథా' తుపాను...

## కలెక్టర్ సూచనతో పవన్ కల్యాణ్ పర్యటన వాయిదా!

- మొదటి పేజి తరువాయి

ఎదు ర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌తో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి, కీలక సూచనలు జారీ చేశారు.

తుపాను ప్రభావం ముఖ్యంగా తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, తాళ్ళరేవు మండలాలపై అధికంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్నట్లు ఈ సందర్భంగా చర్చించారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, తీరప్రాంత గ్రామాల ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. తుపాను షెల్టర్లలో ఆహారం, మంచినీరు, మందులు, పాలు వంటి నిత్యావసరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, నీటిపారుదల, అగ్నిమాపక శాఖలతో పాటు విపత్తు నిర్వహణ బృందాలను (%చీణ=ఖీ%) సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఉప్పాడ వద్ద సముద్ర కోతకు గురయ్యే ప్రాంతంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, మత్స్యకారులు వేటకు వెళ్లకుండా కట్టడి చేయాలని స్పష్టం చేశారు.ఏలేరు రిజర్వాయర్ నీటిమట్టంపై ఆరా తీయగా, రిజర్వాయర్ పూర్తిస్థాయి సామర్థ్యానికి చేరువలో ఉందని, గేట్లు ఎత్తే ముందు ఆయకట్టు రైతులను, ప్రజలను అప్రమత్తం చేస్తామని కలెక్టర్ షాన్ మోహన్ వివరించారు. దీనిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల రైతులు, ప్రజలకు ముందస్తు సమాచారం అందించేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.కాగా, తుపాను హెచ్చరికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించేందుకు పవన్ కల్యాణ్ కాకినాడ వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అయితే, ప్రస్తుతం యంత్రాంగం మొత్తం సహాయక చర్యల సన్నద్ధతలో నిమగ్నమై ఉన్నందున పర్యటనను వాయిదా వేసుకోవాలని జిల్లా కలెక్టర్ సున్నితంగా కోరడంతో ఆయన తన పర్యటనను వాయిదా వేసుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

**రౌతులపూడి పెన్ పవర్ అక్టోబర్ 25.** తెలుగు రాష్ట్రాల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ నాగుల చవితి. కార్తిక మాసంలో దీపావళి వెళ్లిన వెంటనే జరుపుకునే పండుగ నాగుల చవితి. హరి హరులకు ప్రీతికరమైన కార్తిక మాసంలో నాగుల చవితి జరుపుకోవడం వెనుక ఓ విశేషముంది. ఇటు శివునికి కంఠాభరణంగా, అటు విష్ణువుకు పాన్పుగా శేషుడు హరిహరులను సమానంగా సేవిస్తుంటాడు. అందుకే కార్తిక మాసంలోనే నాగుల చవితి జరుపుకుంటాం. రౌతులపూడి మండలంలో నాగుల చవితి పర్వదినాన్ని మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువ జాము నుంచే గ్రామ గ్రామాన ప్రజలు పుట్టల వద్దకు చేరుకుని పాము తినే పదార్థములను పుట్టలో ఆవుపాలు, చిమ్మిలి, చలిమిడి గుడ్లు వేసి నాగదేవిని పుట్ట చుట్టూ పిల్లా పాపలతో



ప్రదక్షిణములుచేసి, మెక్కడులు చెల్లించారు. కొన్ని గ్రామాలలో కుటుంబాల కలయిక ఏర్పరచుకుని కార్తీకమాస వనభోజనం పుట్ట వద్దనే ఆహ్వాదించారు

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## జిల్లాలో పరిశ్రమలకు క్లస్టర్ల అభివృద్ధి, రాయితీలపై దృష్టి






**కలెక్టర్ కీర్తి చేకూరి సూచనలు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 25:** జిల్లాలో ప్రాథమిక రంగానికి అనుబంధ పరిశ్రమలను స్థాపించే దిశగా అధికారులు ఔత్సాహికులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. వ్యవ సాయ, ఉద్యానవన శాఖలు పోస్ట్ హార్వెస్టింగ్ యూనిట్లు, పశుసంవర్ధక శాఖ డైరీ, పాల ఉత్పత్తుల పరిశ్రమలు, చేపల సీడ్స్, ఫీడ్ ఉత్పత్తి యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహక చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. శనివారం బొమ్మూరు కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల%-%ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్లస్టర్ అభివృద్ధి పథకం కింద రంగంపేట మండలం వడిసలేరు గ్రామంలో రూ.15 కోట్ల అంచనాతో ఫర్నిచర్ క్లస్టర్ ఏర్పాటుకు కలవచర్లలోని ఎంఎస్ఎంఈ లకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. రాజానగరం మండలం పార్కులో గ్రాఫైట్ బంకమట్టితో క్రూసిబుల్స్ తయారీ పరిశ్రమతో పాటు సిరామిక్ క్లస్టర్ ఏర్పాటు కోసం భూమిని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కింద 2024-25 సం.లో రూ.15.67 కోట్ల మార్జిన్ మనీతో 372 యూనిట్లు, 2025-26 సం.లో రూ.13.60 కోట్ల మార్జిన్ మనీతో 287 యూనిట్లు గ్రౌండ్ అయ్యాయని కలెక్టర్ తెలిపారు. బ్యాంకర్ల వద్ద పెండింగులో ఉన్న లోన్ దరఖాస్తులను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 16 క్లైములకు సంబంధించిన రూ.16.53 కోట్ల రాయితీలను వెరిఫికేషన్ కమిటీ ఆమోదించిందని తెలిపారు.

సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా గత జూలై నుండి అక్టోబర్ వరకు వివిధ శాఖల పరిధిలో 3,246 దరఖాస్తులు రాగా, వాటిలో 3,174 దరఖాస్తులు ఆమోదించగా, 71 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పెండింగులో ఉన్న దరఖాస్తులను నిర్ణీత ఎస్ ఎల్ ఏ కాల వ్యవధిలోనే పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అల్యూమినియం వర్కర్స్ కాలనీలో అల్యూమినియం సర్కిల్స్ పాత్రల తయారీ కోసం గోదావరి రోలింగ్స్ అసోసియేషన్ క్లస్టర్ ఏర్పాటు చేసుకోవటా నికి కమిటీ అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి వి. రామన్, ఏపీ ఇఇసి డిప్యూటీ జోనల్ మేనేజర్ బి. పద్మజాదేవి, పీడీ%-%డిఆర్డిఏ ఎన్.వి.ఎస్.ఎస్. మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి శాంతామణి , ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ రహదారుల మెరుగుదలకు ప్రభుత్వం ప్రాధాన్యం





- మంత్రి కందుల దుర్గేష్
- బుర్రిలంకలో సిమెంట్ రోడ్ ప్రారంభం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 25:** కడియం మండలం బుర్రిలంక గ్రామంలో రూ.2. 05 కోట్ల వ్యయంతో ఎం.జి.ఎన్. ఆర్.ఈ.జి.ఎస్ మండల పరిషత్ నిధుల తో బుర్రిలంక కాలువగట్టు నుండి ఏటి గట్టు వరకు నిర్మించిన సిమెంట్ రోడ్డును రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ, ఈ రహదారి నిర్మాణం ప్రజలకు, నర్సరీ రైతులకు మేలు చేస్తుందన్నారు. శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి చొరవ సంబంధిత అధికారుల కృషి వల్ల పనులు జరిగాయన్నారు. రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, ఈ రహదారి స్థానిక ప్రజలకు మేలు చేస్తుందని తెలిపారు. గోదావరి పుష్కరాలు నాటికి కడియం మండలాన్ని పూర్తిస్థాయి "నో వర్క్ మండలం"గా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులు జరిగేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని రహదారులు, కాలువలు, డ్రైనేజ్ లు ఇతర మౌలిక వసతులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారిశెట్టి పద్మ, ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, ఏఎంసి వైస్ చైర్మన్ బోడపాటి గోపి, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శిడాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్, సొసైటీ అధ్యక్షులు గట్టి నరసయ్య , రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెల్లబో యిన శ్రీనివాస్, ఉపసర్పంచ్ పాతంశెట్టి రాంజీ,మండల కూటమి ప్రజా ప్రతిని ధులు,పార్టీల అధ్యక్షులు వెలుగుబంటి నాని, ముద్రగడ జమ్మి, బొరుసు సుబ్రమణ్యం, కూటమి నాయకులు గట్టి సుబ్బారావు, నాగిరెడ్డి రామకృష్ణ, పంతం గణపతి, మార్గాని ఏడుకొండలు, ఆదిమూలం సాయిబాబా, మల్లు శివ, బండి నాగమణి, ఎంపీడీవో రమేష్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం గొల్లపాలెం గోస








- గుక్కెడు నీళ్లు కోసం వెతలు
- శాస్వత పరిష్కారం చూపండి
- మహాప్రభో!
- గొల్లపాలెం అంటే రాజకీయ నేతల అడ్డా..!

**కాజులూరు, పెన్ పవర్, అక్టోబర్ 25**

మండల ప్రధాన కేంద్రంగా పేరున్న గొల్లపాలెం గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు గత ఐదు రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీటి కోసం చుట్టూ తిరగడమే వారి దైన్యమైన పరిస్థితిగా మారిపో యింది. స్థానికుల మొర విన్న మాకెవ్వరున్నారు అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మేజర్ పంచాయతీకి నీళ్లు లేవంటే మిగతా గ్రామాల పరిస్థితేంటి..?**

కాకినాడ-కోటిపల్లి ప్రధాన రహదారిపై విస్తారంగా ఉన్న గొల్లపాలెం మండల కేంద్రంగా పేరుగాంచింది. ఇక్కడి నుంచే మండలంలోని 26 గ్రామాలకు తాగునీరు పంపిణీ జరగాలి. ఐతే అదే గ్రామ ప్రజలు గుక్కితట్టి నీళ్ల కోసం అల్లాడాల్సిన దుస్థితి నెలకొనడం మండలంలో మౌలిక వసతుల నిర్వహణ ఎంత దారుణంగా ఉందో చెబుతోంది.

**ఓటు సమయంలోనే నాయకులకు గుర్తొస్తాం**

ప్రచారానికే అధికారులు, ప్రజా ప్రతినిధులు వస్తారని, సమస్యలు అడిగితే స్పందన సున్నా అని గ్రామస్తులు మండిపడుతున్నారు. రాజకీయంగా పార్టీ బలం గట్టిగా ఉన్న ప్రాంతమైన ఈ గ్రామంలో ప్రజల ప్రాథమిక హక్కు అయిన తాగునీరు కూడా అందడం లేదు.

**రక్షిత నీటి ట్యాంక్‌ను ఎక్కడో పక్కకు తరలింపు**

గ్రామ కేంద్రంలో ఉండాల్సిన రక్షిత మంచినీటి వాంటర్ ట్యాంక్‌ను మారుమూల ప్రాంతానికి తరలించడం వల్ల ప్రజలు ఇంకా ఇబ్బంది పడుతున్నారు. నీటి సమస్య నెలలుగా కొనసాగుతున్నా అధికారులకు, కాంట్రాక్టర్లకు తగినంత శ్రద్ధ కనిపించడం లేదు.

**కాంట్రాక్టర్ బాధ్యత అని అధికారుల జవాబు**

సంబంధిత గ్రామీణ మంచినీటి పథకం జేఈ రూపాను సంప్రదించ గా పంపు మరమ్మతులో సమస్య ఉందని, రేపటినుండి నీటి సరఫరా పునఃప్రారంభమవుతుందని తెలిపారు. పనిముట్లు లభించక ఆలస్యం అవుతోందన్న ఆమె వ్యాఖ్య ప్రజల్లో అసహనం రేకెత్తిస్తోంది.

**ప్రభుత్వం విఫలమని విమర్శలు**

కూటమి ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనలో పూర్తిగా విఫలమైందని పలువురు స్థానిక నాయకులు మండిపడుతున్నారు. ప్రజలు రోడ్డు ఎక్కి ఆందోళనలకు దిగక ముందే ప్రభుత్వం స్పందించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**ప్రజల జీవనాధారం తాగునీరు - ఎవరికైనా గుర్తుందా?**

ప్రజల ఆరోగ్యం, జీవనాధారమైన తాగునీరు అందించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## సిసి రోడ్లు లేక నరకయాతన పడుతున్న గ్రామస్తులు...

**చిన్న వర్షం పడితే బురద మయంగా మారుతున్న రోడ్లు..**

**ఎస్సీ కాలనీలకు రోడ్లు సీసీ రోడ్ల నిర్మాణం జరిగేనా... లేదా...?**

**ఏళ్ల తరబడి సీసీ రోడ్లు లేక నడవడానికి నరకయాతన పడుతున్న సమస్య పరిష్కారం జరిగేనా...?**



**ఎటపాక, పెన్ పవర్, అక్టోబర్ 25:** మండల పరిధిలోని నెల్లిపాక గ్రామపంచాయతీ లో ఉన్న నెల్లిపాక ఎస్సీ కాలనీ వాసులకు ఏళ్ల తరబడి సిసి రోడ్లు లేక బురదలో నడవలేక నరకయాతన పడుతున్న ప్రభుత్వాలు, నాయకులు పట్టించుకోవడం చాలా బాధాకరమని నెల్లిపాక ఎస్సీ కాలనీ గ్రామస్తులు తమ గోడును వెల్లబుచ్చుతున్నారు, నెల్లిపాక గ్రామంలో సీసీ రోడ్లు లేక 5 ఎస్సీ వీధులు ఉన్నాయి, ఒకటి గద్దల రమణయ్య వీధి, రెండు మందా.శ్రీనివాసరావు వీధి, మూడు గోడ్ల.తిరుపతయ్య వీధి, నాలుగు గొర్రుముచ్చు. వెంకన్న వీధి,ఐదు తిరువీధుల మల్లికార్జున వీధులలో ఉన్న రోడ్లు చిన్న వర్షం పడితే బురదమయంగా మారి నడవడానికి కూడా వీలు లేకుండా ఉన్నాయి, ఎస్సీ కాలనీ వీధులకు రాజకీయ నాయకులు ఓట్ల సమయంలో వచ్చి మీ కాలనీలకు మా ప్రభుత్వం వస్తే తప్పకుండా సిసి రోడ్లు పోపిస్తామని మాటలు చెప్పడం తరువాత ఆ ఊసే ఎత్తకపోవడం పరిపాటిగా మారింది, లోకల్ గా ఉన్న రాజకీయ నాయకులు గ్రామంలో ఉన్న పెద్ద రాజకీయ నాయకులతో మాట్లాడి మన కాలనీలకు సిసి రోడ్లు వేపిచ్చే బాధ్యత తీసుకుంటామని చెప్పి ఓట్లు వేపించుకున్న నాయకులు ఇప్పుడు రోడ్లు బురదమయంగా మారినప్పుడు వారికి ఈ రోడ్లు కనబడడం లేదా అని కాలనీవాసులు లోకల్ నాయకులను నిలదీస్తున్నారు, ఇటీవల కాలంలో సుమారు నాలుగు ఐదు నెలల క్రితం సిసి రోడ్లు పోయడానికి వీధుల యొక్క కొలతలు తీసుకుని అధికారులు నాయకులు వెళ్లారే తప్ప ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తడం లేదు, నెల్లిపాక గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులకే సీసీ రోడ్లు లేక అనేక ఇబ్బందులు పడుతూ ఉంటే అధికారులు రాజకీయ నాయకులు పట్టి పట్టనట్లుగా వ్యవహరించడం సమంజసమేనా అని ఎస్సీ కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు, కల్లబొల్లి కబుర్లు చెప్పి ఓట్లు ఎంచుకున్న నాయకులు గ్రామ రహదారులు బురదతో నడవలేక ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని,మా వీధులు ఎస్సీ వీధులను అందుకే సిసి రోడ్లు వేయడానికి ఇష్టపడడం లేదా...? ఇకనైనా ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులు స్పందించి మా ఎస్సీ కాలనీ వీధులకు సిసి రోడ్లు మంజూరు చేసి రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని నెల్లిపాక ఎస్సీ కాలనీ వాసులు కోరుతున్నారు..

# తణుకు పోలీసుల చాకచక్యం

## బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన వైనం



**జిల్లా క్రైమ్ బ్యూరో పెన్ పవర్, పశ్చిమ గోదావరి , అక్టోబర్ 25 :** తణుకు మండలం తేతలి గ్రామంలో ఇటీవల అదృశ్యమైన ఐదేళ్ల బాలికను తణుకు రూరల్ పోలీసులు గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు.
తణుకు రూరల్ పోలీస్ స్టేషన్‌లో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసిన తాడేపల్లిగూడెం డీఎస్పీ డి. విశ్వనాథ్, రూరల్ సీఐ కృష్ణ కుమార్ వివరాలు వెల్లడించారు.
ఈనెల 20న తేతలి గ్రామానికి చెందిన ధనకొండ వీరమ్మ (5) అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రూరల్ సీఐ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి బాలిక ఆచూకీ కోసం తీవ్రంగా గాలింపు ప్రారంభించారు.
బాలిక తల్లిదండ్రులు సంచారజాతికి చెందిన ఏసు, ఏసమ్మ తేతలి గ్రామంలో తాత్కాలికంగా నివాసం ఏర్పాటు చేసుకుని భిక్షాటన ద్వారా జీవనం సాగిస్తున్నారు. వారు 20న ఉదయం భిక్షాటనకు వెళ్లి, సాయంత్రం తిరిగి రాగానే బాలిక కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.
సీసీ కెమెరాల విశ్లేషణలో బాలిక జాతీయ రహదారిపై గుర్తు తెలియని ఆటోలో ఎక్కి తణుకు బస్టాండ్ వద్ద దిగినట్లు పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత అక్కడ భిక్షాటన చేస్తున్న దంపతులు బాలికను తీసుకుని ఆకివీడు వైపు వెళ్లినట్లు కూడా పోలీసులు గుర్తించారు.
దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు, ఈనెల 24 రాత్రి ఆకివీడు రైల్వే స్టేషన్ వద్ద బాలికను గుర్తించి సురక్షితంగా రూరల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం డీఎస్పీ విశ్వనాథ్, సీఐ కృష్ణ కుమార్ సమక్షంలో బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు.
దంపతులు బాలికను ఉద్దేశపూర్వకంగా తీసుకుపోలేదని పోలీసులు నిర్ధారించారు. ఈ కేసు పరిష్కారంలో కీలకపాత్ర పోషించిన రూరల్ ఎస్సై కె. చంద్రశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ డి. ఆదినారాయణ, ఇరగవరం ఎస్ఐ జానా సతీష్, అత్తిలి ఎస్ఐ పి. ప్రేమరాజులను డీఎస్పీ అభినందించారు.

# జిల్లాలో పరిశ్రమలకు క్లస్టర్ల అభివృద్ధి, రాయితీలపై దృష్టి

- కలెక్టర్ కీర్తి చేకూరి సూచనలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 25:** జిల్లాలో ప్రాథమిక రంగానికి అనుబంధ పరిశ్రమలను స్థాపించే దిశగా అధికారులు ఔత్సాహికులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. వ్యవ సాయ, ఉద్యానవన శాఖలు పోస్ట్ హార్వెస్టింగ్ యూనిట్లు, పశుసంవర్ధక శాఖ డైరీ, పాల ఉత్పత్తుల పరిశ్రమలు, చేపల సీడ్స్, ఫీడ్ ఉత్పత్తి యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహక చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. శనివారం బొమ్మూరు కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల%-%ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్లస్టర్ అభివృద్ధి పథకం కింద రంగంపేట మండలం వడిసలేరు గ్రామంలో రూ.15 కోట్ల అంచనాతో ఫర్నిచర్ క్లస్టర్ ఏర్పాటుకు కలవచర్లలోని ఎంఎస్ఎంఈ లకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. రాజానగరం మండలం పార్కులో గ్రాఫైట్ బంకమట్టితో క్రూసిబుల్స్ తయారీ పరిశ్రమతో పాటు సిరామిక్ క్లస్టర్ ఏర్పాటు కోసం భూమిని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కింద 2024%-%25 సం.లో రూ.15.67 కోట్ల మార్జిన్ మనీతో 372 యూనిట్లు, 2025%-%26 సం.లో రూ.13.60 కోట్ల మార్జిన్ మనీతో 287 యూనిట్లు గ్రౌండ్ అయ్యాయని కలెక్టర్ తెలిపారు. బ్యాంకర్ల వద్ద పెండింగులో ఉన్న లోన్ దరఖాస్తులను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 16 క్లైములకు సంబంధించిన రూ.16.53 కోట్ల రాయితీలను వెరిఫికేషన్ కమిటీ ఆమోదించిందని తెలిపారు.
సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా గత జూలై నుండి అక్టోబర్ వరకు వివిధ శాఖల పరిధిలో 3,246 దరఖాస్తులు రాగా, వాటిలో 3,174 దరఖాస్తులు ఆమోదించగా, 71 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పెండింగులో ఉన్న దరఖాస్తులను నిర్ణీత ఎస్ ఎల్ ఏ కాల వ్యవధిలోనే పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అల్యూమినియం వర్కర్స్ కాలనీలో అల్యూమినియం సర్కిల్స్ పాత్రల తయారీ కోసం గోదావరి రోలింగ్స్ అసోసియేషన్ క్లస్టర్ ఏర్పాటు చేసుకోవటా నికి కమిటీ అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి వి. రామన్, ఏపీ ఇఐసి డిప్యూటీ జోనల్ మేనేజర్ బి. పద్మజాదేవి, పీడీ%-%డిఆర్డిఏ ఎన్.వి.ఎస్.ఎస్. మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి శాంతామణి , ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 28 న మోడల్ కెరీర్ సెంటర్ లో జాబ్ మేళా

- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు
- జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 25:** తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో ఈనెల 28 న మంగళవారం ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్ శనివారం తెలిపారు. ఈ మేళాలో మెడప్లస్ వేర్‌హౌస్, నవతా, పేటియం సంస్థలలోని పలు ఖాళీలకు ఇంటర్వ్యూలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. 10వ తరగతి నుండి డిగ్రీ పూర్తిచేసిన, అనుభవం ఉన్న లేదా ఆశక్తి గల 19 నుండి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని వివరించారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.
ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయి, రెజ్యూమే, ఆధార్ లతో సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సిద్ధంగా మేళాకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9533221189 నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు.

## ఏడు వారాల వేడుకల్లో భక్తుల సందడి

### వెంకటేశ్వర స్వామి ఆలయంలో విరాళాల వెల్లువ





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 25:** ఏడు వారాల వెంకటేశ్వర స్వామి ఆలయ దర్శనానికి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తూ స్వామివారిని దివ్య దర్శనం చేసుకుంటున్నారు.
శనివారం స్వామివారి ఆలయ సన్నిధిలో జరిగిన నిత్య అన్నదాన కార్యక్రమానికి భక్తులు విరాళాలు సమర్పించారు. రామచంద్రపురం పట్టణానికి చెందిన కంటిపూడి సాయిరామ్ చౌదరి- పుష్పావతి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి రూ.50,116 విరాళం అందజేశారు. రావులపాలెం గ్రామానికి చెందిన కూసుమంచి గంగాధరరావు-కామేశ్వరి-కావేరి కుటుంబ సభ్యులు రూ.38,116 విరాళం సమర్పించారు. విరాళదాతలను ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వదించగా, ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, (గబ్బర్ సింగ్ )వారికి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## అంకితభావంతో పనిచేస్తే పార్టీలో మంచి గుర్తింపు.

### వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరి బాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 25:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి అంకితభావంతో పనిచేస్తే పార్టీలో మంచి గుర్తింపు ఉండడమే కాకుండా పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరి బాబు అన్నారు.
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అంగన్వాడి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును కిర్లంపూడి ముద్రగడ నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిరి బాబు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి పార్టీకి చేసిన సేవలు గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పించిందన్నారు.

## బాలికలు ఉన్నత విద్యలు అభ్యసించి ఉన్నత పదవులు పొందాలి





- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి
- స్మరణ రాజ్

**రంపచోడవరం, పెన్ పవర్, అక్టోబర్ 25 :** ఏజెన్సీలో ప్రతి బాలిక ఉన్నతమైన చదువులు చదువుకొని కేంద్ర రాష్ట్ర స్థాయి ఉద్యోగాలు పొందాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. శనివారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ సమావేశపుహాల్లో ప్రపంచ బాలికల దినోత్సవం పురస్కరించుకొని బాలికల నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ప్రపంచంలోని ఆనాటి బాలికలు ఈ రోజున వివిధ దేశాలను శాసించే శక్తిగా ఎదిగారని ఆయన అన్నారు. ప్రపంచ బాలికల దినోత్సవం అదేవిధంగా ( బాలికగా నాతోనే మార్పు రండి ముందుకు) పురస్కరించుకొని ఐదో తరగతి నుండి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వివిధ రకాలైన కబడ్డీ , క్విజ్, కోకో, డ్రాయింగ్, ఎస్సే రైటింగ్, సెస్ పోటీలు రంపచోడవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి, గంగవరం, మారేడుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఐదవ తరగతి నుండి పదో తరగతి వరకు చదువుతున్న బాలికలకు ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. రంపచోడవరం డివిజన్ పరిధిలో రంపచోడవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 26 మంది బాలికలకు, గంగవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఎనిమిది మంది బాలికలకు ప్రాజెక్ట్ అధికారి వారి చేతులు మీదుగా వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ప్రైజులు అందజేయడం జరిగింది అదేవిధంగా మారేడుమిల్లి, అడ్డ తీగల, రాజవొమ్మంగి ఐ సి బి ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో వివిధ ఆట పోటీలలో నెగ్గిన వారికి ఆయా సచివాలయాల పరిధిలో ప్రైజులు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో టీనేజీ ప్రెగ్నెన్సీలు గురించి అదేవిధంగా బాల్య వివాహాల గురించి ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో చదువుచున్న బాలికలు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని మంచి చదువులు చదవాలని ఆయన అన్నారు. అనంతరం వివిధ ఆట పోటీలలో నెగ్గిన బాలికలకు ప్రాజెక్ట్ అధికారి వారి చేతుల మీదుగా ప్రైజులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు కె.ఉమా,బి.సుజిత, ఎల్.శాంతి కుమారి, వి.సుచరిత, క్రాంతి కుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడు గణేష్ కుటుంబానికి మంత్రి దుర్గేష్ పరామర్శ



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 25:** ఆలమూరు మండలం చెముడులంక సిద్దిరెడ్డి గణేష్ కుటుంబాన్ని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శనివారం పరామర్శించారు. గణేష్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. కడియం మండలం జనసేన పార్టీలో గణేష్ చురుగ్గా ఉండేవాడు. అందుకునే దుర్గేష్ చెముడులంక గణేష్ ఇంటికి వచ్చి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. అయన వెంట కడియపులంక సొసైటీ అధ్యక్షులు గట్టి నరసయ్య, జనసేన పార్టీ నాయకులు పాఠంశెట్టి రవి, అడబాల వీర్రాజు, ఆదిమూలం సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ రాజ్



**రంపచోడవరం, పెన్ పవర్, అక్టోబర్ 25:** రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఏజెన్సీలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. శనివారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన కారణంగా రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అందుకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ తుపాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశమునందున వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున వాగులు మారుమూల గ్రామాలకు చెందిన ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వాగులు తగ్గేవరకు వాగులు దాటవద్దని ఆయన అన్నారు. ఈ భారీ వర్షాలు కారణంగా పర్యాటక ప్రాంతాలు వర్షాలు తగ్గేవరకు మైదాన ప్రాంతాల నుండి వచ్చే పర్యటకులు పర్యటక ప్రాంతాలకు రావద్దని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఐటీడీఏ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఎక్కడైనా వరదల్లో బాధపడుతున్న వారు కంట్రోల్ రూమ్ నెంబర్ 08864242114కు సంప్రదించవచ్చని ఆయన అన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**వై రామవరం, పెన్ పవర్, అక్టోబర్ 25 :** మండలంలో ప్రతి గ్రామంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
నాగుల చవితి సందర్భంగా భక్తులుగా అనుకూలంగా ఉన్న పుట్టల వద్ద నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజించారు. పుట్టలను పసుపు కుంకుమ పూలతో అలంకరించారు. కుటుంబ సభ్యులకు ఎటువంటి ఆపదలు కలగకుండా చల్లగా చూడాలని నాగదేవతకు పూజలు జరిపారు. నాగుల చవితి స్పెషల్ గా చిమ్మిలి, చలిమిడి,వడపప్పు, తాటి టెంకల గుంజు, కోడిగుడ్డు, పాలు పుట్ట కలుగులలో వేసి నాగన్న ఆరగించని మొక్కుకున్నారు. భారీ సంఖ్యలో టపాసులు కాల్చారు.



# గాలి కుంటు వ్యాధి.. టీకాలతో కట్టడి



**ఏలూరు అక్టోబర్ 25 పెన్ పవర్:** పాడి పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల చేదోడు వాదోడుగా నిలుస్తున్నాయి. జిల్లా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయంలోను పాడిరంగం కీలక పాత్ర పోషిస్తుంది. పశుపోషణ ద్వారా పాల దిగుబడి గణనీయంగా ఉంటుంది. లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రస్తుతం పశువులకు సోకే గాలికుంటు వ్యాధి కట్టడికి ప్రత్యేక చొరవ చూపుతూ మూగజీవాలను ఆదుకుంటున్నాయి. వ్యాధి మొదరకుండా ఏటా టీకాలు ఇస్తుంటారు.ఈ ఏడాది ప్రత్యేకంగా శీతలీకరణ ఏర్పాట్లతో టీకాలు పశువులకు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవడం విశేషం. దెందులూరు మండలం గాలాయి గూడెం ఆసుపత్రి కి 400 డోసులు వ్యాక్సిన్ సరఫరా అయ్యాయని, గాలాయిగూడెం ఆసుపత్రి జేవివో సిహెచ్ శ్రీరాములు తెలిపారు. ఈ వ్యాధి ప్రభావంతో పాలు తాగే దూడలు సైతం మృత్యువాత పడతాయి. దేశవాళీ కంటే సంకరజాతి సంకరజాతి రకాలకు ఇది వేగంగా సోకే అవకాశం ఉంది వ్యాధి నిరోధక టీకాలతోనే ఈ పరిస్థితిని నివారించవచ్చుని, నాలుగు నెలలు దాటిన పశువులన్నింటికీ ఈ టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు. దెందులూరు నియోజకవర్గం లో అక్టోబర్ 15వ తేదీ వరకు ఈ టీకాల కార్యక్రమం కొనసాగింది ఇప్పటికే 400 టీకాలు వేశామని జేవివో తెలిపారు.

**పటిష్ట జాగ్రత్తలు**

గాలయగూడెం డిస్పెన్సరీ పరిధిలో సోమవరపాడు, గాలాయిగూడెం, అక్కిరెడ్డిగూడెం, జోగన్నపాలెం, గ్రామాలలో ఈ టీకాలు పశువులకు వేసినట్లు చెప్పారు. పశువులకు సోకే గాలికుంటు వ్యాధి సోకి బారినపడి పశువులు బలహీనమవుతాయని వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోవడంతో రైతులను తీవ్రంగా నష్టపోతారన్నారు. గతంలో సరైన శీతలీకరణ పద్ధతి లేక వ్యాక్సిన్ పశువులకు అంతగా ఉపయోగపడేది కాదు. ఇప్పుడు హైదరాబాదు నుండి అన్ని డివిజన్ పశు వైద్యశాలలు, రైతు సేవా కేంద్రాలకు చేరే వరకు, ఈ వ్యాక్సిన్ నిరాటంకంగా శీతలీకరణ తోనే కొనసాగేలా చర్యలు తీసుకున్నారు. కోల్డ్ చైన్ విధానం పేరిట 2.7 డిగ్రీల సెల్సియస్ లో దీనిని స్టిరీకరించడం విశేషం.దీనికి ఒక్కో డివిజన్ కేంద్రంలో రూ. 16 లక్షలతో ప్రత్యేక కూలర్లు అలాగే అన్ని రైతు సేవ కేంద్రాలలో మినీ ఫ్రిజ్ లు ఏర్పాటు చ

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 25:**సీతానగరం మండలంలోని ప్రతి గ్రామాల్లో నాగులచవితి పండుగను ప్రజలు శనివారం నాడు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగాజరుపుకున్నారు. భక్తులు వేకువ వజామునే లేచి పవిత్రస్నానాలను ఆచరించిన అనంతరం పొలాల్లో ఉన్న పుట్టల వద్దకు వెళ్లి పుట్టను పరిశుభ్రం చేసి, చుట్టూ ముగ్గులు వేసి, రంగురంగుల పువ్వులతో అందంగా అలంక రించారు. అనంతరం పుట్ట కలుగుల్లో పాలు, గుడ్లు, చలిమిడి, చిమ్మి, వడపప్పు, పసుపు, కుంకుమలు వేసి పూజలు చేశారు. ఆపై పుట్ట చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, చిన్నారులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. నాగేంద్రునికి పువ్వులు, వస్త్రాలు, పాలు, గుడ్లు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అక్కడే బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు ఎటువంటి ఆపద కలగకుండా చల్లగా చూడాలని నాగదేవతకు పూజలు జరిపారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



**కపిలేశ్వరపురం పెన్ పవర్ అక్టోబరు 25.** నాగుల చవితి పర్వదినం పండుగ ను పురస్కరించుకుని కపిలేశ్వరపురం మండలం లోని గ్రామాల్లో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ముఖ్యం గా స్వయభూ గా వెలసి,స్థల పురాణం గల కపిలేశ్వరపురం గౌతమి గోదావరి నదీ తీరాన వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రమణ్య ఆలయం,అలాగే అంగర , వల్లూరు,కోరుమిల్లి టేకీ, మాచర గ్రామాల్లో దేవాలయాలకు కుటుంబ సభ్యులతో పెద్ద ఎత్తున భక్తులు వ్యవసాయ క్షేత్రాల్లోనూ ,పుట్టలలో పాలు, గుడ్లను,చనివిడి,చిమిలి,సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.చిన్నారులు దీపావళి బాణసంచా సామాగ్రి పుట్టల వద్ద వెలిచారు.హిందువులు అనాదిగా ఆచరిస్తున్న అత్యంత ప్రాముఖ్యత గల పండుగ నాగుల చవితి, కార్తీకమాసంలో చవితి తిది రోజున ఈ నాగుల చవితిని జరుపుకుంటారు, భక్తిశ్రద్ధలతో తమ ప్రాంతాలలో గల పుట్టల వద్దకు చేరుకుని గుడ్లు మరియు పాలను నైవేద్యంగా సమర్పించడం ఈ పండుగ లో అనాదిగా ఆచరిస్తున్న సాంప్రదాయం, నాగుల చవితి పండుగకు పురాణాలలో ప్రకృతి ఆరాధనలో లోతైన మూలాలు ఉన్నాయి, ప్రతినిత్యం మానవ మనుగడకు ఆసరాగా నిలుస్తున్న ప్రకృతిని మట్టిని పూజించడం మరియు నాగదేవతలను పాములును పూజించడం ద్వారా సర్ప దోషాల నివారణ,సంతాన దోషాలు తొలగుతాయని హిందువుల ప్రగాఢ విశ్వాసం.

# కూటమి ప్రభుత్వంలో మహిళలకు, బాలికలకు రక్షణ లేదు




- ఈనెల 28వ న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ వైసీపీ ప్రజా ఉద్యమం
- రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎం.పి. మార్గాని భరత్ , వైసీపీ పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ అక్టోబర్ 25 :** రాష్ట్రంలో బాలికలకు,మహిళలకు రక్షణ లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎం.పి. మార్గాని భరత్ రామ్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక మార్గాని ఎస్టేట్ లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాజమండ్రి పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ , కూటమి ప్రభుత్వంలో మహిళలు, చిన్నారులపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. రాజకీయ నాయకుల తమ ఆడపిల్లలకు ఇలాంటి సంఘటనలు జరిగితే సహిస్తారా ? అని ప్రశ్నించారు. మైనర్ బాలికలపై తుని లోను, రాజమండ్రి లోను అత్యాచారాలు జరిగిన సంఘటనలు చోటు చేసుకున్నాయని అన్నారు. ఈ సంఘటనపై ప్రభుత్వం గానీ స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఈ సంఘటనపై బీసీ హాస్టల్ వద్ద ధర్నా చేస్తే తమపై కేసులు పెట్టి అరెస్టులు చేశారని అన్నారు. ఈ సంఘటన తో కడుపు మండిన మహిళ హాస్టల్ ఎదురుగా ఉన్న ఎమ్మెల్యే పోస్టర్ కు పేడ రాస్తే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. వైసిపి నాయకురాలు అను యాదవ్ ఇంటికి 10 మంది పోలీసులు వెళ్లి భయభ్రాంతులకు గురివేసారని తాను వెళ్ళితే తనతో కూడా వాగ్వాదానికి దిగారని వివరించారు. ఈవీఎం ఎమ్మెల్యే ఏమైనా దేశ నాయకుడా, స్వతంత్ర సమరయోధుడా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వైసీపీ శ్రేణులపై కక్ష సాధింపు తో అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. 41 సీ నోటీస్ ఇచ్చి 26వ తేదీన విచారణకు రమ్మని చెప్పి పంపారని, వైయస్సార్ కాంగ్రెస్ శ్రేణుల పై పోలీసుల వేధింపులకు ఇది నిదర్శనం అన్నారు. నగరంలో నకిలి మద్యం వ్యవహారానికి సంబంధించి ఈవీఎం ఎమ్మెల్యే బినామీ ఆడియో బయటికి వచ్చిందని, దానిపై చర్యలు లేవని అన్నారు. నగరంలో మద్యం ఇసుక, మట్టి , భూ సెటిల్మెంట్లు, పేకాట క్లబ్బులు అన్ని రకాల దారుణాలు ఈవీఎం ఎమ్మెల్యే అండదం డలతో సాగు తున్నా యని ఆరోపించారు. గోదావరి జిల్లాలో పేకాట సర్వసాధారణం అని డిప్యూటీ స్పీకర్ మాట్లాడటం దారుణం పేర్కొన్నారు.

కర్నూల్లో ప్రమాదానికి గురైన వోల్వో బస్సుకు ఏడాదిన్నరగా ఫిట్నెస్ సర్టిఫికెట్ లేదని, ఇన్సూరెన్స్ లేదని, 16 ఈ చలనాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ పై అధికారులు తనిఖీలు చేపడితే రాష్ట్రంలో లక్షల వాహనాలకు ఫిట్నెస్ లేనివి బయటపడతాయని అన్నారు. 19 మంది ప్రాణాలు పోవటానికి కారణం ఎవరు అని ప్రశ్నించారు. ఈ సంఘటనను సుమోటాగా తీసుకొని సుప్రీంకోర్టులో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబా బు మాట్లాడేవన్నీ అబద్ధాలనీ వివరించారు. ఆదాని డేటా సెంటర్ నోయిడాలో కూడా ఉందని అక్కడ కూడా గూగుల్ పార్టనర్ షిప్ తోనే నడుస్తుందని తెలిపారు. ఈనెల 28వ తేదీన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం చేపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా ఉద్యమం పోస్టర్ ను మాజీ ఎంపీ భరత్ రామ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ,మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు ఆవిష్కరించారు.

# ర్యాలిలో నాగుల చవితి పండుగ వైభవంగా

## పిల్లాపాపలతో సంబరంగా జరుపుకున్న గ్రామస్తులు





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 25** ఆత్రేయపురం మండలంలోని ర్యాలి గ్రామంలో శనివారం నాగుల చవితి పండుగను గ్రామస్తులు ఆచార సంప్రదాయాలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే గ్రామంలోని మహిళలు, పిల్లలు తలస్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి నాగదేవతకు పూజలు చేశారు.భక్తులు కుటుంబ సమేతంగా పొలాల్లో ఉన్న నాగుపాము పుట్టల వద్దకు చేరుకుని పాలు, పెరుగు, పసుపు, కుంకుమలతో నాగదేవతను అభిషేకం చేశారు. పూజ అనంతరం మహిళలు తలపై పళ్లెములు పెట్టుకుని గ్రామ దేవత ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు.పిల్లాపాపలతో పాటు పెద్దవారు కూడా ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని భక్తి పారవశ్యంతో నాగదేవతను ప్రార్థించారు. గ్రామంలోని యువతులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చారు. పూజల అనంతరం భక్తులు ప్రసాదం స్వీకరించి పండుగను ఆనందంగా ముగించారు.గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, కుటుంబ సమేతంగా భక్తులు నాగదేవతకు నమస్కారాలు చేస్తూ తమ కుటుంబ సౌఖ్యం, పంటల పుష్కల ఫలితాల కోసం ప్రార్థనలు చేశారు.

# జగన్మోహిని కేశవ స్వామికి భక్తుల విరాళాలు

## వైభవంగా జరిగిన విశిష్ట పూజా కార్యక్రమం






**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 25:**ఆత్రేయపురం మండలంలోని ర్యాలి గ్రామంలో వెలసి ఉన్న అతి పురాతన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో శనివారం ఉదయం విశిష్ట పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు, కందవల్లి సీతారామాచార్యులు వేదమంత్రోచ్ఛారణల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.స్వామివారి దర్శనార్థం ఆలయానికి వచ్చిన భక్తులు భక్తి పారవశ్యంతో పాల్గొని నిత్య అన్నదాన పథకానికి విరాళాలు సమర్పించారు. రాజవరం గ్రామానికి చెందిన కందుకూరి వేంకట రమణ జ్ఞాపకార్థం వారి కుమారులు సీతారామయ్య దంపతులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదం స్వీకరించారు. అనంతరం ఆలయంలో కొనసాగుతున్న నిత్య అన్నదాన పథకానికి రూ.5,000 విరాళంగా అందజేశారు.విరాళదాతలను ఆలయ వేదపండితులు అవధాని వేదమంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వదించగా, ఆలయ కార్యనిర్వాహణ అధికారి బి. వెంకటరమణమూర్తి స్వామివారి చిత్రపటం, దేవాలయ చరిత్ర పుస్తకాన్ని, శేష వస్త్రాలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజనాలతో కిక్కిరిసిపోయింది. పూజా కార్యక్రమంలో స్థానిక భక్తులు, గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పూర్వకంగా స్వామివారిని దర్శించుకున్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైభవం సంతరించుకోవాలి

## ఉప కులపతి మునిరత్నం నాయుడికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అభినందనలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ అక్టోబర్ 25:**పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైభవం సంతరించుకోవాలని, పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం స్వర్గీయ ఎన్టీఆర్ మానస పుత్రికని తెలుగు భాషా పరిరక్షణకు అంకితభావంతో కృషి చేయలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరించిన డి మునిరత్నం నాయుడిని విశ్వవిద్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత రాజమహేంద్రవరం కేంద్రంగా విశ్వవిద్యాలయం ఏర్పడడం సంతోషకరమన్నారు. తమిళనాడులో తమిళ విశ్వవిద్యాలయం స్థాపనకు స్ఫూర్తిగా, అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మహిళా విశ్వవిద్యాలయం, తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నారని, ఈ కేంద్రంలో తెలుగు ఎం.ఏ., శ్రీశైలంలో సంస్కృతి, చరిత్ర విభాగాల్లో ఎం.ఏ., పీహెచ్‌డీ, కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రంలో నృత్యానికి సంబంధించిన సర్టిఫికేట్, డిప్లొమా కోర్సులు ప్రారంభించరన్నారు.నూతన కోర్సులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. తెలుగు విశ్వ విద్యాలయం పునరుద్ధరణకు సహకారించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ , విద్య శాఖ మంత్రి లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. విశ్వ విద్యాలయం అభివృద్ధికి సహకరించిన ప్రజా ప్రతినిధులందరికీ కూడా ఆదిరెడ్డి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు



# వైస్సార్సీపీ "ప్రజా ఉద్యమం" పోస్టర్ ఆవిష్కరణ

## రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి



**గంగవరం, పెన్ పవర్ ,అక్టోబర్ 25:** ఈ నెల 28 న అసెంబ్లీ నియోజకవర్గాల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టనున్న ర్యాలీ కి సంబంధించినవైస్సార్సీపీ "ప్రజా ఉద్యమం" పోస్టర్ను " మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ,వైసిపి నేతలతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ పేద,మధ్య తరగతి విద్యార్థులు,వైద్య విద్య లాంటి ఉన్నత విద్యలు చదవడానికి వీలుగా మాజీ సి.యం. వై.యస్.జగన్ మోహన్ రెడ్డి నూతన కళాశాలల మంజూరుతో,వైద్య విద్యను సామాన్య విద్యార్థికి అందుబాటులోకి తీసుకువచ్చారని,కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రవేటు వ్యక్తుల చేతుల్లో ఉంచేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ ఈ నెల 28 వ తేదీన వై.యస్.ఆర్.సి.పి."ప్రజా ఉద్యమం" కార్యక్రమం చేపడుతున్నామని,దీనికి పార్టీలకతీతంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల పార్టీ అధ్యక్షులు యెజ్జు వెంకటేశ్వరరావు, గంగవరం రంపచోడవరం మండలాల ఎంపీపీ లు పల్లాల కృష్ణారెడ్డి, బంధం శ్రీదేవి, జడ్పిటిసిలు బేబీ రత్నం ,వెంకటలక్ష్మి , వైస్ ఎంపీపీ రామ తులసి, గంగాదేవి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు సిహెచ్ రఘునాథ్, మండలానికి చెందిన సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కంబాల..

**పడి పూజకు 25,000 వేలు రూపాయలు విరాళం..**





**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 25:** కోరుకొండ మండలం కాపవరం గ్రామంలోని రామాలయం వద్ద శుక్రవారం రాత్రి నిర్వహించిన అయ్యప్ప స్వాముల భారీ పడి పూజ కార్యక్రమానికి

విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. తొలిత అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు కంబాల శ్రీనివాసరావుని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పడిపూజ కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 25,000 వేలు రూపాయలు విరాళం అందజేశారు. అలాగే అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహించిన పలువురు స్వాములకు 5,000 వేలు రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. మూడు నియోజకవర్గల్లో దేవాలయాల అభివృద్ధికి, విద్య, వైద్య, ఆర్థిక పరంగా కోట్ల రూపాయల ఖర్చు చేయడం జరిగిందన్నారు. రామసేన సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి సమిష్టి కృషి



**ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 25:**స్వయంసహాయక సంఘాల మహిళల ఆర్థిక బలోపేతానికి చేకూర్పు విధానంలో మహిళా సంఘాలను ఇబ్బందులకు గురి చేయరాదని, రుణాల విడుదలలో పారదర్శకత పాటించాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ కోరారు. స్వయంసహాయక సంఘాల నాయకులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని, బ్యాంకర్లు సహకరించాలని డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి కోరారు.

జిల్లా డీఆర్డీఏ%-%సెర్ప్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం రూరల్లోని సైన్స్ మ్యూజియం సమావేశ మందిరంలో బ్యాంక్ కంట్రోలర్లు, బ్యాంక్ మేనేజర్లు, డీఆర్డీఏ సిబ్బంది తో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి అధ్యక్షతన కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ, మైక్రో క్రెడిట్ ప్లాన్ (ఎం.సి.పి.) అనుసరించి ఎం.సి.పి.ల అమలులో ఆంక్షలు, నిలుపుదల, మహిళా నేతృత్వంలోని వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్, సంఘాల పొదుపు మొత్తంలో స్థిర డిపాజిట్లు, ఎన్పిఎ, ఎస్హెచ్జీల రికవరీ, అలాగే పీఎమ్ఈజీపీ %-% ప్రధాన్ మంత్రి ఉపాధి సృష్టి పథకం, పీఎమ్ఎఫ్ఎమ్ఈ -ప్రధాన్ మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం యూనిట్ల గ్రౌండింగ్ వంటి అంశాలపై చర్చ నిర్వహించి, వాటి పరిష్కారం కోసం సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాల ద్వారా మంజూరు చేసిన మొత్తాన్ని రుణ మొత్తానికి సర్దుబాటు చేయకుండా జాగ్రత్త వహించాలని, అంతర్గత రుణాల సక్రమ వినియోగం జరగాలని ఆయన సూచించారు. ప్రతి కుటుంబం నుండి ఒక మహిళ పారిశ్రామిక వేత్తగా తయార వ్వడం ప్రభుత్వ లక్ష్యం అని, అందుకు ప్రతి బ్యాంకు, అధికారులు, డీఆర్డీఏ సిబ్బంది తమ వంతు బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.2025-26 సంవత్సరానికి ఎం.సి.పి. మోడల్ కింద లక్ష్యం: 9246 ఎస్హెచ్జీలు - 698.83 కోట్ల రూపాయలు, కాగా ఇప్పటివరకు 6182 ఎస్హెచ్జీలు 461.18 కోట్ల రూపాయలు సాధించినట్లు తెలిపారు. బ్యాంకు రుణాల చెల్లింపులు, వసూళ్లలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే డీఆర్డీఏ దృష్టికి తీసుకురావాలని సూచించారు. బ్యాంకర్ల మధ్య పరస్పర సహకారం, సమన్వయం (మ్యూచువల్ అండర్స్టాండింగ్) తో లక్ష్య సాధన సులభమవుతుందని అన్నారు.

లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్డీఎమ్) డి.వి. ప్రసాద్ మాట్లాడుతూ, మహిళా స్వయంసహాయ సంఘాల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి బ్యాంకు శాఖ మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం ఎస్హెచ్జీలకు సమయానికి రుణాలు మంజూరు చేయాలని, గ్రౌండింగ్ ప్రక్రియలో బ్యాంకులు చురుకైన భాగస్వామ్యం వహించాలని సూచించారు. బ్యాంకు స్థాయిలో ఎన్పిఎ ఎస్హెచ్జీల రికవరీ, పునరుద్ధరణ చర్యలు, స్థిర డిపాజిట్ల రూపంలో పొదుపులు పెంపు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేస్తే మహిళా సాధికారతకు గట్టి బలాన్నిస్తుందని తెలిపారు.బ్యాంకు అధికారుల మధ్య సమన్వయం, డీఆర్డీఏ సిబ్బందితో పరస్పర అవగాహనతో కార్యక్రమాలు సాఫీగా సాగుతాయని బ్యాంకర్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.టి. నాయుడు, డీపీఎమ్ వై. జనార్ధన రెడ్డి, అన్ని బ్యాంక్ కంట్రోలర్లు, బ్రాంచ్ మేనేజర్లు, డీఆర్డీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి శ్రామికులు జాబ్ కార్డులు ఈ.కె వై సి చేయించుకోవాలి.





**కపిలేశ్వరపురం పెన్ పవర్ అక్టోబర్ 25**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం పరిదిలో గ్రామ పంచాయతీ ల వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో 2026 ు2027 ఆర్థిక సంవత్సరం లో చేపట్టవలసిన పనులపై గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం మాచర ,వల్లూరు పంచాయతీల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్ లు అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఎక్కువగా రైతులకు ఉపయోగపడే పంట బోదెలు, మురుగు నీరు పారె డ్రైయిన్లు లలో పూడిక తీత పనులు చేపట్టుటకు తీర్మానిస్తున్నారు. మాచర, వల్లూరు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ లు శివ కృష్ణ, భవాని లు గ్రామ సభలు లో ఆర్థిక సంవత్సరం లో గుర్తించిన పనులు చదివి సభలో వినిపించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఫీల్డ్ అసిస్టెంట్ యాప్ లో ఈ కె వై సి చేయించికోవాలని టి ఏ రవి కుమార్ ఉపాధి శ్రామికులకు విజ్ఞప్తి చేశారు.అలాగే పని ప్రదేశంలోనే ఫోటో తీయించి కోవాలని కోరారు.వల్లూరు గ్రామంలో టీడీపీ నాయకుడు వల్లూరి వీర బాబు, సర్పంచ్ దాసి మీనా కుమారి, సుబ్బరాజు,మాచర గ్రామంలో వైస్ ప్రెసిడెంట్ అడపా వేణు బాబ్జీ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయ బాబు,కార్యదర్శి లు చిన్న బాబు, సత్తి బాబు,టి ఏ రవి కుమార్, అధిక సంఖ్యలో ఉపాధి శ్రామికులు, మేట్లు, రైతులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి సమిష్టి కృషి

**ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 25**

స్వయంసహాయక సంఘాల మహిళల ఆర్థిక బలోపేతానికి చేకూర్పు విధానంలో మహిళా సంఘాలను ఇబ్బందులకు గురి చేయరాదని, రుణాల విడుదలలో పారదర్శకత పాటించాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ కోరారు. స్వయంసహాయక సంఘాల నాయకులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని, బ్యాంకర్లు సహకరించాలని డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి కోరారు.

జిల్లా డీఆర్డీఏ%-%సెర్ప్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం రూరల్లోని సైన్స్ మ్యూజియం సమావేశ మందిరంలో బ్యాంక్ కంట్రోలర్లు, బ్యాంక్ మేనేజర్లు, డీఆర్డీఏ సిబ్బంది తో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి అధ్యక్షతన కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ, మైక్రో క్రెడిట్ ప్లాన్ (ఎం.సి.పి.) అనుసరించి ఎం.సి.పి.ల అమలులో ఆంక్షలు, నిలుపుదల, మహిళా నేతృత్వంలోని వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్, సంఘాల పొదుపు మొత్తంలో స్థిర డిపాజిట్లు, ఎన్పిఎ, ఎస్హెచ్జీల రికవరీ, అలాగే పీఎమ్ఈజీపీ %-% ప్రధాన్ మంత్రి ఉపాధి సృష్టి పథకం, పీఎమ్ఎఫ్ఎమ్ఈ %-% ప్రధాన్ మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం యూనిట్ల గ్రౌండింగ్ వంటి అంశాలపై చర్చ నిర్వహించి, వాటి పరిష్కారం కోసం సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాల ద్వారా మంజూరు చేసిన మొత్తాన్ని రుణ మొత్తానికి సర్దుబాటు చేయకుండా జాగ్రత్త వహించాలని, అంతర్గత రుణాల సక్రమ వినియోగం జరగాలని ఆయన సూచించారు. ప్రతి కుటుంబం నుండి ఒక మహిళ పారిశ్రామిక వేత్తగా తయార వ్వడం ప్రభుత్వ లక్ష్యం అని, అందుకు ప్రతి బ్యాంకు, అధికారులు, డీఆర్డీఏ సిబ్బంది తమ వంతు బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.2025%-%26 సంవత్సరానికి ఎం.సి.పి. మోడల్ కింద లక్ష్యం: 9246 ఎస్హెచ్జీలు %- ?%698.83 కోట్ల రూపాయలు, కాగా ఇప్పటివరకు 6182 ఎస్హెచ్జీలు %- ?%461.18 కోట్ల రూపాయలు సాధించినట్లు తెలిపారు. బ్యాంకు రుణాల చెల్లింపులు, వసూళ్లలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే డీఆర్డీఏ దృష్టికి తీసుకురావాలని సూచించారు. బ్యాంకర్ల మధ్య పరస్పర సహకారం, సమన్వయం (మ్యూచువల్ అండర్స్టాండింగ్) తో లక్ష్య సాధన సులభమవుతుందని అన్నారు.

లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్డీఎమ్) డి.వి. ప్రసాద్ మాట్లాడుతూ, మహిళా స్వయంసహాయ సంఘాల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి బ్యాంకు శాఖ మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం ఎస్హెచ్జీలకు సమయానికి రుణాలు మంజూరు చేయాలని, గ్రౌండింగ్ ప్రక్రియలో బ్యాంకులు చురుకైన భాగస్వామ్యం వహించాలని సూచించారు. బ్యాంకు స్థాయిలో ఎన్పిఎ ఎస్హెచ్జీల రికవరీ, పునరుద్ధరణ చర్యలు, స్థిర డిపాజిట్ల రూపంలో పొదుపులు పెంపు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేస్తే మహిళా సాధికారతకు గట్టి బలాన్నిస్తుందని తెలిపారు.బ్యాంకు అధికారుల మధ్య సమన్వయం, డీఆర్డీఏ సిబ్బందితో పరస్పర అవగాహనతో కార్యక్రమాలు సాఫీగా సాగుతాయని బ్యాంకర్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.టి. నాయుడు, డీపీఎమ్ వై. జనార్ధన రెడ్డి, అన్ని బ్యాంక్ కంట్రోలర్లు, బ్రాంచ్ మేనేజర్లు, డీఆర్డీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలకు సమర్థవంతమైన కమిటీలను వేయడం జరిగింది

- స్వామి వారి ఆశీసులు అందరిపై ఉంటాయి
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- వేడుకగా శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం అభినందన కార్యక్రమం



**రాజమహేంద్రవరం :పెన్ పవర్, అక్టోబర్ 25** నగరంలోని వివిధ దేవాలయాలు, ధార్మిక సంస్థలకు సమర్థవంతమైన కమిటీలను వేయడం జరిగిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్యాపురం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానానికి నూతన పాలక మండలి నియమించబడింది. మళ్ల వెంకట రాజు చైర్మన్ గా, కోలా రామచంద్రరావు, పెండ్యాల ఉమా మహేష్, నక్కెళ్ల హరి ప్రసాద్, వంజరపు శంకర్, సేలం సత్యనారాయణ, పానింగపల్లి సత్య శ్రీనివాస చార్యులు, తంగెళ్ల పద్మావతి, ఉప్పులూరి సూర్యకుమారి, కల్లూరి సూర్య నాగ వెంకట అన్నపూర్ణ, అరవ సువర్చల సంతోషి, కుప్పల రాజేశ్వరి డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారందరినీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూటమి నాయకులు గన్ని కృష్ణ, చల్లా శంకరరావు, కాశీ నవీన్ కుమార్, వై శ్రీను, జామి సత్యనారాయణ తదితరులు ఘనంగా సన్మానించారు. ఆలయం వద్ద టిడిపి నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు అధ్యక్షతన, నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానానికి ఉన్నంత ప్రాధాన్యత మన ఆర్యాపురం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని ఉందన్నారు. ప్రస్తుతం నగరంలో కూటమి సభ్యులను కలుపుకొని ఎండోమెంట్ కమిటీలను సమర్థవంతమైన సభ్యులతో వేయడం జరుగుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడి కష్టాలను అధిగమించిన వారిని గుర్తించి అవకాశం ఇస్తున్నట్టు వివరించారు. కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. ఇప్పటి వరకు 8 కమిటీలు ప్రమాణస్వీకారం చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో పార్టీ అధినాయకత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రతి పేద, మధ్య తరగతి ప్రజలకు అధిక స్థాయిలో సేవింగ్స్ జరుగుతున్నాయన్నారు. గత వైకాపా మాదిరిగా కాకుండా అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం పెన్షన్ లబ్ధిదారులకు వెయ్యి రూపాయలు పెంచి ప్రతి నెల అందించడం జరుగుతుందన్నారు. సత్యనారాయణ స్వామి దేవస్థానానికి నూతనంగా నియమించబడిన కమిటీకి స్వామి వారి సేవ చేసుకునే భాగ్యం దక్కిందని, భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గన్ని కృష్ణ మాట్లాడుతూ పాలక మండలి సభ్యులుగా నియమితులైన ప్రతి ఒక్కరూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆలయానికి వివిధ ప్రాంతాలకు చెందిన వారు వచ్చి వివాహ కార్యక్రమాలు జరిపించుకుంటారని తెలిపారు. భక్తుల ఆలోచనలకు తగ్గట్టుగా పని చేయాలని సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వందన్ వికాస్ కేంద్రాల ద్వారా జీడిపప్పు విక్రయాలు

* ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ రాజ్



**రంపచోడవరం, పెన్ పవర్, అక్టోబర్ 25 :** ఏజెన్సీలో వందన్ వికాస్ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి ప్రాసెస్ చేసిన జీడిపప్పును వినియోగదారులకు విక్రయించే విధంగా ప్రోత్సహించాలని రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. శనివారం రాత్రి స్థానిక యూనియన్ బ్యాంక్ సమీపంలోని మహిళా మార్ట్ను ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ రంపచోడవరం ఏజెన్సీలోని వందన్ వికాస కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన జీడిపిక్కలను ప్రాసెస్ చేసి సరసమైన ధరలకు అమ్మాలని మహిళా మార్ట్ ప్రతినిధులను ఆయన ఆదేశించారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోనున్న ప్రజలు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ లో వివిధ రకాలైన నిత్యవసర వస్తువులు సరసమైన ధరలకు విక్రయించి మహిళా సంఘాలను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. వివిధ రకాలైన నిత్యవసర వస్తువులు ఏయే ధరలకు అమ్ముచున్నది ఆయన ఆరా తీశారు.

## బస్సు ప్రమాద మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలీ



**ఎటపాక,పెన్ పవర్,అక్టోబర్ 25:**బస్సు ప్రమాదంలో 19 మంది మృతి చెందారని, వారి కుటుంబలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము పేర్కొన్నారు. గన్నవరం లో జరిగిన సమావేశంలో మాట్లాడారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ . కర్నూలు నగర శివారులోని చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ బస్సులో మంటలు చెలరేగి ప్రయాణికులు అక్కడికక్కడే మృతిచెందడం ఎంతో బాధాకరం అన్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందన్నారు.

మృతుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. బాధిత కుటుంబాల్లో ఉద్యోగాలు కల్పించాలనీ, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.

బైక్ను ఢీకొని బస్సు అగ్నిప్రమా దానికి గురై అందులో ఉన్న దాదాపు 19 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవటం బాధాకర మన్నారు. ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుం బాలకు ఇది తీరనిలోటని, ప్రభుత్వం బాధితు లను ఆదుకుని అండగా నిలవాలన్నారు. ప్రైవేటు బస్సులకు నిబంధనలకు లోబడి అన్ని అనుమతులు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘోర ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి, ఏలిశాల నాగరాజు,ఎంపీటీసీ కంటే రాజు, వరద బ్రహ్మం, పాల్గొన్నారు.

## జెడ్ ఆర్ యు సి సి సభ్యుడిగా కాకినాడకు ప్రతిష్ట

* ఎన్.వి.ఎల్. శేఖర్ నియామకం



**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 25:**రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన రైల్వే బోర్డు జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ పునర్నిర్మాణ సభ్యుడిగా కాకినాడ నగరంలోని ప్రతాప్ నగర్ కు చెందిన ఎన్.వి.ఎల్. శేఖర్ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు శనివారం అధికారిక ప్రకటన విడుదలైంది. రాబోయే రెండు సంవత్సరాలపాటు శేఖర్ జెడ్ ఆర్ యు సి సి మెంబర్గా కొనసాగనున్నారు. రైల్వే ప్రయాణికులకు సంబంధించి పలు వినియోగదారుల సేవలపై సలహాలు అందించడం, అభివృద్ధికి సంబంధించిన సూచనలు ఇవ్వడం వంటి బాధ్యతలు ఈ పదవిలో భాగమవుతాయి. ఈ నియామకం సందర్భంగా రైల్వే శాఖ వెల్లడించిన వివరాల్లో, శేఖర్కు రైల్వేలకు సంబంధించిన ఎలాంటి లాభదాయక కాంట్రాక్టులు లేవని, అలాగే ప్రభుత్వ ఉద్యోగి కూడా కారని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఏ ఇతర రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో సభ్యత్వం కూడా లేనట్లు తెలిపింది. కోస్తా ఆంధ్రలో రైల్వే సదుపాయాల అభివృద్ధికి శేఖర్ నియామకం తోడ్పడుతుందని ప్రాంతీయ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వాడపల్లి వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు





### నాగుల చవితి సందర్భంగా కోనసీమ తిరుమలలో భక్తుల రద్దీ

**ఆత్రేయపురం పెన్ పవర్అక్టోబర్ 25:**కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న స్వయంభు క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఏడు వారాల బ్రహ్మోత్సవ సందర్భం కొనసాగుతున్న వేళ, శనివారం నాగుల చవితి పండుగతో భక్తుల రద్దీ మరింతగా పెరిగింది.

వేకువ జామున స్వామివారి ఆలయంలో మేలుకొలుపు సేవ, సుప్రభాత సేవ, అలంకరణ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి మొదటి హారతి ఇచ్చి భక్తులకు దివ్య దర్శనం కల్పించారు.

ఆలయ ప్రాంగణమంతా భక్తి మయంగా మారగా, స్వామివారి నామస్మరణతో వాతావరణం మార్మోగింది. కార్తీక మాసం సందర్భంలో ఆలయ ఆవరణలోని కోనేరు వద్ద ప్రత్యేక దీపారాధన కార్యక్రమం నిర్వహించగా, వందలాది మంది భక్తులు దీపాలు వెలిగించి శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందారు.

భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శుభ్రమైన పర్యవేక్షణతో ఏర్పాట్లు జరిగాయని ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధరరావు తెలిపారు.

భక్తులు స్వామివారిని దర్శించుకుని కార్తీక మాసం ఆరంభాన్ని భక్తి పరవశ్యంతో జరుపుకున్నారు.




## ఘనంగా శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**ఆలయాలకు అభివృద్ధికి కమిటీలు కృషి చేయాలి – ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 25**
శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానానికి నూతనంగా నియమించబడిన కమిటీ స్వామి వారి సేవ చేసుకునే భాగ్యం దక్కిందని, ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని
సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
ఆకాంక్షించారు. స్థానిక ఆర్యాపురం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానానికి నూతన పాలక మండలి నియమించారు. చైర్మన్ గా , డైరెక్టర్లుగా మళ్ల వెంకట రాజు చైర్మన్ గా, డైరెక్టర్లుగా కోలా రామచంద్రరావు, పెండ్యాల ఉమా మహేష్, నక్కెళ్ల హరి ప్రసాద్, వంజరపు శంకర్, సేలం సత్యనారాయణ, పానింగపల్లి సత్య శ్రీనివాస చార్యులు, తంగెళ్ల పద్మావతి, ఉప్పులూరి సూర్యకుమారి, కల్లూరి సూర్య నాగ వెంకట అన్నపూర్ణ, అరవ సువర్చల సంతోషి, కుప్పల రాజేశ్వరి డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి మాట్లాడుతూ, నగరంలోని వివిధ దేవాలయాలు, ధార్మిక సంస్థలకు సమర్థవంతమైన కమిటీలను వేయడం జరిగిందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. అనంతరం వారినీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూటమి నాయకులు గన్ని కృష్ణ, చల్లా శంకరరావు, కాశీ నవీన్ కుమార్, వై శ్రీను, జామి సత్యనారాయణ తదితరులు ఘనంగా సన్మానించారు. ఆలయం వద్ద టిడిపి నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు అధ్యక్షతన, నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానానికి ఉన్నంత ప్రాధాన్యత ఆర్యాపురం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని ఉందన్నారు. ఇంత వరకు 8 కమిటీలు ప్రమాణస్వీకారం చేయడం జరిగిందన్నారు. . కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రతి పేద, మధ్య తరగతి ప్రజలకు అధిక స్థాయిలో సేవింగ్స్ జరుగుతున్నాయన్నారు. .

గన్ని కృష్ణ మాట్లాడుతూ పాలక మండలి సభ్యులుగా నియమితులైన వారు భక్తుల ఆలోచనలకు తగ్గట్టుగా పని చేయాలని సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 25 :** పెద్దాపురం పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో నాగులచవితి పర్వదినాన్ని శనివారం ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.
వేకువజామునే నిద్రలేచి తల స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి పొలాల వద్దకు చేరుకొన్నారు. పొలాల వద్ద ఉన్న పుట్టలను శుభ్రపరిచి పసుపు చల్లి వరిపిండితో రంగవల్లులు వేసి పువ్వులతో సుందరంగా అలంకరించారు. పుట్ట చుట్టూ పసుపురాసిన నూలు దారాలు చుట్టి, ప్రమిదలు వెలిగించి, పుట్టపై పసుపు, కుంకుమ చల్లారు. నాగదేవతను కీర్తిస్తూ పాటలు పాడి అగరువత్తులతో ధూపం సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం పుట్ట కలుగులలో చిమ్మిలి, చలిమిడి, బుర్రగుంజు, ఆవుపాలు, తేగలు, గుడ్లు, ఆవుపాలను నైవేద్యాలుగా నాగదేవతకు సమర్పించారు. వ్యవసాయ ఉత్పత్తులు విరివిగా పండాలని, పండిన పంటలను ఎలుకల బారినుంచి రక్షించాలని, అలాగే పొలాల్లో సంచరించినపుడు తమను కాపాడాలని నాగదేవతను వేడుకొంటూ పూజలు నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్చి ప్రసాదాలు స్వీకరించారు.

## నాగుల చవితి ఉత్సాహంగా - భక్తిశ్రద్ధలతో నాగేంద్రుడికి పూజలు.




**కె గంగవరం పెన్ పవర్ అక్టోబర్ 25:**దీపావళి పండుగ ముగిసిన వెంటనే వచ్చే పవిత్ర పర్వదినం నాగుల చవితి ఈసారి కె గంగవరం మండల వ్యాప్తంగా భక్తి, ఆనందాలతో ఘనంగా జరిగింది. శనివారం తెల్లవారుజామున నుంచే గ్రామాలు, పల్లెలు, వాడవాడల ప్రజలు నాగేంద్రుడి పూజల్లో మునిగిపోయారు. నాగదేవతను పూజిస్తే పాపాలు తొలగి కుటుంబానికి శుభసమృద్ధులు చేకూరుతాయనే నమ్మకంతో భక్తులు పుట్టల వద్దకు తండోపతండాలుగా తరలివచ్చారు. పుట్టల వద్ద దీపారాధన చేసి, పాలతో నాగదేవుడికి అభిషేకం చేశారు. పాలతో పాటు గుడ్లు, చలివిడి, తెగ, బుర్రగుంజు వంటి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు తమ కుటుంబ సభ్యుల సౌఖ్యసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. మహిళలు పుట్ట చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ తమ కోరికలు తీర్చమని నాగేంద్రుడిని వేడుకున్నారు. పూజలతో పాటు చిన్నపిల్లలు బాణాసంచా పేల్చుతూ పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. కోట గ్రామంలోని వాటర్ ట్యాంక్ సమీపంలో కూడా భక్తులు పాలు, గుడ్లు సమర్పించి నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు

# ఎస్టీ కమిటీ అధ్యక్షుడిగా సోదే వెంకన్నదొర...

**కొత్త కమిటీ నియామకాలు పూర్తిచేసిన టీడీపీ నేతలు...**

**పార్టీకి న్యాయం చేస్తామన్న కొత్త బాధ్యతదారులు...**

**దేవీపట్నం,పెన్ పవర్,అక్టోబర్25:**రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆదేశాల మేరకు దేవీపట్నం మండల టీడీపీ అనుబంధ సంఘాల ఎస్టీ కమిటీకి కొత్త కమిటీని ఏర్పాటు చేసినట్టు మండల అధ్యక్షుడు గోళ్ళ చంటిబాబు తెలిపారు. అధ్యక్షునిగా సోదే వెంకన్న దొర,ప్రధాన కార్యదర్శిగా కోండ్ల చిరంజీవి రెడ్డి, ఉపాధ్యక్షులుగా మిర్తివాడ వీరబాబు,సోమల వెంకటరామిరెడ్డి,కార్యనిర్వాహక కార్యదర్శులుగా బోయిన రాజేష్ రెడ్డి,తుర్రం బాపన్న దొర,కొండ్ల రామకృష్ణారెడ్డి,కార్యదర్శులుగా కందికొండ గౌరీశ్వరి,చవలం కుమార్ రాజు,మడకం వెంకన్న బాబు,సభ్యులుగా ఇరేటి శివపార్వతి,కారం సత్యనారాయణ,జమ్మి కవిత,చెదల ప్రసాద్ రెడ్డి,కలుమ్ తమన్నా దొరలను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షుడు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎమ్మెల్యే శిరీష దేవి,నియోజకవర్గ పరిశీలకులు కొల్లు బోయిన శ్రీనివాస్ యాదవ్,మండల అధ్యక్షుడు గోళ్ళ చంటిబాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విశ్వాసానికి తగ్గట్టుగా కృషి చేస్తామని,కార్యకర్తలకు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు, తైలం గంగాధర్,సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జొన్నలు రాంబాబు (నాని)కేశవరపు చంద్రకుమార్ (పండు)చవలం శివరామకృష్ణ,అడబాల వీరభద్రరావు,జొన్నల శ్రీనివాస్,పల్లపాటి నాగేశ్వరరావు,పేరుగాని ఏసు,ఈరేటి బ్రహ్మాజీరావు,ఈత శివాజీ,చారపు రాంబాబు,కాసాని వెంకటేశ్వరరావు,మట్ట నరసింహమూర్తి, కొత్తపల్లి అన్నవరం,కారం పోచమ్మ,పుట్టపల్లి మల్లేష్,కర్రి రాజీవ్,తదితరులు పాల్గొన్నారు.









# దైవభక్తి, దానధర్మం ఒకే తాటిపై -మందేశ్వర దేవస్థానంలో భక్తి విరాళాలు





**కొత్తపేట, పెన్ పవర్, అక్టోబరు25:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం భక్తిపరవశంగా తైలాభిషేకములు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సమర్పించిన తైలాభిషేక విరాళాలు రూ.74,500 ,అన్నప్రసాద విరాళాలు రూ.17,330, మొత్తం రూ.91,830 ఆదాయం దేవస్థానానికి వచ్చినది.ఈసందర్భంగా అన్నప్రసాద కార్యక్రమ నిమిత్తం కొత్తపేట వాస్తవ్యులు చిలకమర్తి వెంకట సూర్య సుబ్రహ్మణ్య శ్రీనివాస్, అనంతలక్ష్మి సావిత్రి, వారి కుమార్తె కుమారి ఐశ్వర్య భారతి దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి రూ.27,000 ను అన్నదాన విరాళంగా సమర్పించారు.వారి భక్తి, సేవామనసుకు గుర్తింపుగా దేవస్థానం అర్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం చేసి, శ్రీ స్వామి వారి శేషావస్త్రంతో సత్కరించారు.భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా కార్యనిర్వహణాధికారి ,సహాయ కమీషనరు దారపురెడ్డి సురేష్ బాబుఅన్ని ఏర్పాట్లును సమీక్షించారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 25 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవి, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు పద్దెనిమిది వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,51,570, అన్నదాన విరాళాల ద్వారా రూ. 67,918, కేశ ఖండన ద్వారా రూ. 2,360, తులాభారం ద్వారా రూ. 250,

లడ్డు ప్రసాదం ద్వారా రూ. 12,735 మొత్తం రూ. 2,34,833 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, సుమారు నాలుగు వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు యువత మైనారిటీ సెల్ అధ్యక్షులుగా వెంకన్న,షేక్ షఫీ





**కూనవరం,పెన్ పవర్,అక్టోబర్ 25.**తెదేపా అనుబంధ సంఘం మండల మైనార్టీ సెల్ మరియు తెలుగు యువత కమిటీలను ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి, మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కరరావు అధ్యక్షతన మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ షఫీ,ప్రధాన కార్యదర్శిగా షేక్ మొహిద్దిన్ తెలుగు యువత అధ్యక్షులుగా ఎల్లంకి వెంకన్న,ప్రధాన కార్యదర్శి గుర్రం వినయ్ నియమించారు.ఈ కార్యక్రమంలో తెదేపా ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, చెలికాని ఉమామహేశ్వరరావు,షేక్ రసూల్,దాసరి నాగేశ్వరరావు, మడకం చిన్ని,హెచ్ రవి,మోసం రాము,నాచుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొత్తపేట నాగుల చవితి వేడుకలు





**కొత్తపేట,పెన్ పవర్ అక్టోబర్ 25:** పవిత్ర నాగుల చవితి పర్వదినం సందర్భంగా కొత్తపేట మండలమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. శనివారం తెల్లవారుజామున నుంచే గ్రామాలు, పల్లెలు, వాడవాడల ప్రజలు నాగేంద్ర స్వామి పూజల్లో మునిగిపోయారు. దగ్గర్లో ఉన్న తోటలలో పాముపుట్టల వద్ద మహిళలు పాలు, పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవతకు అభిషేకాలు చేస్తూ కుటుంబ సౌఖ్యం, పంటల పుష్కల ఫలితం, పిల్లల దీర్ఘాయుష్షు కోసం భక్తులు ప్రార్థనలు చేశారు.పాముపుట్టల చుట్టూ పూలతో అలంకరణలు, దీపాలతో వెలుగులు పూసి భక్తి వాతావరణం నెలకొంది. నాగేంద్రుడి భజనలు, హారతులు ప్రతిధ్వనిస్తూ గ్రామాలు ఆధ్యాత్మిక క్షేత్రాలుగా మారాయి. పిల్లలు, యువతులు నాగ దేవతల కథలు చెబుతూ ఆచారాలను ఆచరిస్తూ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.నాగ పూజలతో భక్తులు సర్పదోష నివృత్తి, కుటుంబ శాంతి, పంటల సారవంతత కోసం నాగేంద్రుని ఆశీర్వాదాలు పొందేందుకు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నకిలీ మద్యం నివారణకు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా' యాప్ - ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ శాఖ



**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 25:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యం విక్రయాలను అరికట్టడంలో భాగంగా "ఏపీ ఎక్సైజ్ సురక్షా" యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఈ యాప్‌ను ప్రతి మద్యం వినియోగదారుడు డౌన్‌లోడ్ చేసుకోవాలని శాఖ సూచిస్తోంది.ప్రతి బార్, బ్రాండీ షాప్ వద్ద ఈ యాప్ వినియోగం గురించి అవగాహన కల్పించే ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేశారు. "మీరు తాగే మద్యం నాణ్యమైనదేనా? ముందుగా తనిఖీ చేసుకోండి" అనే ప్రజా ప్రకటనను శనివారం విడుదలచేశారు. క్యూఆర్ కోడ్ చెదిరిపోవడం, లేకపోవడం, బాటిల్ క్యాప్ విరిగి ఉండడం వంటి అనుమానాస్పద పరిస్థితుల్లో ఆ మద్యం సీసాలను కొనకుండా వెంటనే యాప్ ద్వారా సమాచారమివ్వాలన్నారు. ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 14405 ను కూడా ప్రజలకు తెలియజేశారు. సూత్రం స్పష్టంగా: "స్కాన్ చేయండి %-% తనిఖీ చేయండి %-% సురక్షితంగా ఉండండి"కాకినాడ జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎం.కృష్ణకుమారి శనివారం కాకినాడ-నార్త్ పరిధిలోని బ్రాండీ షాపులను తనిఖీ చేసి, ప్రజలలో అవగాహన కల్పించారు. దాదాపు 300 మంది వినియోగదారులకు పాంప్లెట్‌లు అందించి యాప్ వినియోగం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సీఐ కె.రామ్మోహనరావు, ఎస్ఐ జి.నర్సింగ్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.ధ

## వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రాబోయే 5 రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-ఎమ్మార్వో లావణ్య



**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 25:** వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం రాబోయే 5 రోజులు తుఫాను తీవ్రత ఎక్కువగా ఉండునని హెచ్చరికలు జారీ చేయడం జరిగిందని తాళ్ళపూడి తహశీల్దార్ లక్ష్మీ లావణ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల 27, 28 తేదీలలో దీని తీవ్రత ఎక్కువగా ఉండునని, 110 కిమీ వేగంతో గాలులు వీస్తాయని, అధిక వర్షాలు కురుస్తాయని సమాచారం ఉందని అన్నారు. అందువలన దూర ప్రయాణాలు చేయవద్దని, ఇంటి వద్దే ఉండమని, ప్రజలు ఎవ్వరూ గోదావరి నది పరిసరాలకు వెళ్లవద్దని, చెరువులు వద్దకు వెళ్లవద్దని సూచించారు. తుఫాను తీవ్రత వల్ల కరెంట్ ఇబ్బంది వలన త్రాగునీరుకి ఇబ్బంది కలగకుండా ప్రజలు త్రాగునీరు నిల్వ చేసుకోవలసిందిగా చెప్పారు. పశువులకు పశు గ్రాసము నిల్వ చేసుకోవలసిందిగా, వరి పంట కోతలు జరిగినవారు ధాన్యం తడవకుండా భద్రపరచుకోవలసిందిగా ప్రజలకు, రైతులకు ముందస్తు జాగ్రత్తలు తెలియజేశారు. పై పరిస్థితుల దృష్ట్యా తాళ్ళపూడి తాహశీల్దార్ కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని, 24/7 పనిచేయునని తెలిపారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 7993636666 కు కాల్ చేసి తెలియజేయగలరని కోరారు.

## రామచంద్రపురం ఉద్యోగ మేళాలో 51 మందికి ఉద్యోగ అవకాశాలు



**రామచంద్రపురం, పెన్ పవర్, అక్టోబర్ 25:**రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఈ క్రమంలో శనివారం రామచంద్రపురం ఉపాధి కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాలో మొత్తం 51 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించాయి.కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో టాటా ఎలక్ట్రానిక్స్‌లో 7 మంది, భారత్ బయోటెక్‌లో 9 మంది, బయోఫార్మాలో 2 మంది, స్నైఇండ్లేర్ ఎలక్ట్రిక్‌లో 1రు, మహీంద్రా మ్యానుఫ్యాక్చరింగ్‌లో 32 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారు హైదరాబాద్‌లో విధులు నిర్వర్తించనున్నట్లు కంపెనీల ప్రతినిధులు తెలిపారు.ఉపాధి అవకాశాలను విస్తృతంగా కల్పించేందుకు మేళాలను నిరంతరం నిర్వహిస్తున్నామని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్టు డైరెక్టర్ రామ్‌కుమార్ తెలిపారు.ఉద్యోగం పొందిన యువత మంత్రి వాసంశెట్టి సుభాష్,సత్యం వాసంశెట్టి ఫౌండేషన్, ఉపాధి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొని ఎంపికైన వారికి అభినందనలు తెలియజేశారు.

## భక్తి శ్రద్ధలతో పుట్టల వద్ద పూజలు



**గోపాలపురం,పెన్ పవర్ అక్టోబర్ 25** :నాగుల చవితి పర్వదినాన్ని భక్తులు శనివారం ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.పుట్టలకు పూజలు చేసే భక్తులు తెల్లవారుజామునే పుట్టల వద్దకు వెళ్లి ఉపవాసం చెప్పి వస్తారు.అనంతరం కుటుంబీకులతో కలిసి అభ్యంజన స్నానం ఆచరించి పూజ ద్రవ్యాలు తీసుకుని ఉపవాసం చెప్పిన పుట్ట వద్దకు వెళ్తారు.కుటుంబ సమేతంగా పుట్ట వద్ద బియ్యం పిండితో ముగ్గు వేసి పసుపు కుంకుమ చల్లుతారు.పుట్ట కలుగుల్లో పాలు,కోడిగుడ్లు,బెల్లం నువ్వులతో చేసిన చిమిలి లను పుట్టకలుగులో వేస్తారు.అలాగే పుట్ట వద్ద కొబ్బరికాయలు కొట్టి ధూప దీప నైవేద్యాలు సమర్పిస్తారు.పూజ అనంతరం అక్కడ పెట్టిన నైవేద్యాన్ని భక్తులకు ప్రసాదంగా పెడతారు.అనంతరం దగ్గరలో ఉన్న ఏదైనా ఆలయానికి వెళ్లి దైవ దర్శనం చేసుకుంటారు.నాగుల చవితి మొదలు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి వరకు భక్తులు ఇలా పుట్టల వద్ద పూజలు చేసి తమ అవకాశాన్ని బట్టి పాలు పోస్తారు.

## కోడిపందెం పై దాడి -ముగ్గురు అరెస్టు



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 25:** జగ్గంపేట మండలంలోని రాజపూడి పంచాయతీ పరిధిలోని సీతారాంపురం గ్రామ శివారున రహస్యంగా కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ కి వచ్చిన సమాచారం మేరకు జగ్గంపేట ఎస్సై రఘునాథరావు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముగ్గురు కోడిపందెం రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.5200 నగదు, రెండు కోడిపుంజులు మరియు రెండు కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామన్నారు.

## కోడిపందాలపై పోలీసులు దాడి



**గోకవరం, పెన్ పవర్, అక్టోబరు 25 :** శనివారం మల్లవరం గ్రామంలో నిర్వహిస్తున్న కోడిపందాలపై స్థానిక పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారివద్ద నుండి 17 వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై విఎస్వీ పవన్ కుమార్ తెలిపారు.అదేవిధంగా కొత్తపల్లి గ్రామంలో బొమ్మ బొరుసు ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని వారివద్ద నుండి 3200 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.మండలంలో జూదాలు, కోడిపందాలు ఆడేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# వరిచేలు కూలిన ప్రాంతాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు.

**కె గంగవరం పెన్ పవర్ అక్టోబర్ 25 :**ఇటీవలి భారీ వర్షాల కారణంగా వరిచేలు నేలకొరిగిన గ్రామాలను ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం,ఏరువాక కేంద్రం, అమలాపురం కోఆర్డినేటర్ డా. ఎం. నందకిషోర్ ఆధ్వర్యంలో నిపుణుల బృందం శనివారం పరిశీలించింది.ఈ బృందంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, మార్టేరు శాస్త్రవేత్తలు డా. బి.సహదేవరెడ్డి,డా.ఎ.ఆనందకుమార్ద,పి.వి.రమేష్ బాబు పాల్గొన్నారు. వీరితో పాటు సహాయ వ్యవసాయ సంచాలకులు బి. నాగకుమార్, మండల వ్యవసాయ అధికారులు మణిదీప్, గురుమూర్తి లు కూడా పరిశీలనలో భాగమయ్యారు.ఈ బృందం కె. గంగవరం మండలంలోని పేకేరు, యెర్రపోతవరం, అద్దంపల్లి గ్రామాలు, రామచంద్రపురం మండలంలోని వెంకటాయపాలెం గ్రామాలను సందర్శించింది.ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల స్వర్ణ వరిసంవరాలు పాలు పోసుకుని గింజ గట్టిపడే దశలో నేలకొరిగినట్లు అధికారులు తెలిపారు.శాస్త్రవేత్తలు పంట త్వరగా కోలుకోవడం మరియు నష్టాన్ని తగ్గించుకోవడం కోసం రైతులకు పలు సూచనలు ఇచ్చారు.వారు పంట నిర్వహణలో తగిన చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు.ఈ క్షేత్ర పరిశీలనలో గ్రామ సర్పంచులు, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొని తమ సమస్యలను నిపుణులకు వివరించారు.



## వైసిపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ




**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 25**: మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గం వైసిపీ ఇంచార్జ్ తోట నరసింహం, రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీ రాంజీ ఆదేశాల మేరకు శనివారం జగ్గంపేట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసిపి జగ్గంపేట మండల అధ్యక్షులు రావుల గణేష్ రాజా ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రావుల గణేష్ రాజా మాట్లాడుతూ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేద ప్రజలు, పేద విద్యార్థులు అనేక ఇబ్బందులు పడతారని, రానున్న రోజులలో ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్య, అందని ద్రాక్షగా మారుతుందన్నారు. ఈ నెల 29న ర్యాలీ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుల్లా రాము, రాష్ట్ర పబ్లిసిటీ విభాగం రామకుర్తి జాగాలు, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, జిల్లా కార్యదర్శి వరుపుల సూరిబాబు, నియోజకవర్గ శ్రామిక విభాగం అధ్యక్షులు గుర్రం మహాలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు భూమాడ గణపతిరావు, వానసి సుబ్రహ్మణ్యం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చెయ్యోద్దు...

- ప్రజా ఉద్యమం పోస్టర్లు ఆవిష్కరించిన వైసీపీ నాయకులు..
- 28న జరిగే ప్రైవేటీకరణ వ్యతిరేక సభను జయప్రదం చేయండి..



**ఎటపాక,పెన్ పవర్,అక్టోబర్ 25:**మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో శనివారం వైసీపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసే కార్యక్రమానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం పోస్టర్లను ఆవిష్కరించారు, అనంతరం మండల కన్వీనర్ ఆకుల వెంకట రామారావు ( పెద్దోడు), గుండాల ఎంపిటిసి గొంగడి.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... ఈనెల 28న రంపచోడవరంలో జరిగే 17 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేక ప్రజా ఉద్యమ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్సీ అనంత బాబు, నియోజకవర్గ ఇన్చార్జి నాగులపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించే భారీ ప్రజా ఉద్యమ సభకు నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రవేటికరణ వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములు కావాలని మండల నాయకులు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో గుండాల ఉపసర్పంచ్ తోట శశి కుమార్, మాజీ సర్పంచ్ తేజవత్ శుక్రు నాయక్,మారాసు వెంకట సత్యనారాయణ,సుక్క అప్పల రెడ్డి,చిరంజీవి,ఆకుల దయాకర్,ధారా రమేష్ ,కాకాని సురేష్,ముత్తి బోయిన రాము,మోటా వంశీ,కడియాల శేషగిరిరావు,పులుసు వీరయ్య,అల్లాడి పాపారావు, మారాసు నాగేశ్వరరావు,బోలా సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆవ భూముల ఫైలు రెడీ చేసి పెట్టుకో అడపా శ్రీనివాస్..

మధురపూడి విమానాశ్రయంలో ఎమ్మెల్యే నెహ్రూ అడపా శ్రీనివాస్ పిలుపు..



**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 25:** త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసే ఏర్పాట్లు చేస్తానని శనివారం ఉదయం మధురపూడి ఎయిర్పోర్ట్ కీ అడపా శ్రీనివాస్ ను జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పిలిపించుకుని హామీ ఇచ్చారు.నువ్వు చేసిన పోరాటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించినది అని నీ పోరాటం వృధా కాదు త్వరలో బాబుని కలసి ఆవ భూములపై జరిగిన అవినీతి గురించి సీబీ సిఐడి విచారణ జరిపే విధంగా చంద్రబాబుని కోరదామని దీనికి సంబంధించిన కోర్టు ఆధారాల కాపీలను రెడీ చేసి పెట్టుకో అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.

పుట్టినరోజు తదనంతరం హైదరాబాద్ బయలుదేరి వెళ్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఫ్యామిలీని ఎయిర్పోర్ట్ విఐపి లాంజ్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆవ భూములు విషయంపై కొద్దిసేపు చర్చించుకోవడం జరిగింది అని అడపా శ్రీనివాస్ పెన్ పవర్ రిపోర్టర్ కు తెలియజేశారు.

## నేడు జరగబోయే చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు వాయిదా

**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 25:** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో ఈనెల 26వ తేదీన జరగనున్న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రసంగ కార్యక్రమం వాయిదా వేసినట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. మొంథా తుఫాను కారణంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉన్న దృష్ట్యా ఈ కార్యక్రమం వాయిదా వేశామన్నారు. ఈ విషయాన్ని పాసులు తీసుకున్న ప్రతి ఒక్కరూ గమనించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం నిర్వహించే తేదీ మరలా ప్రకటిస్తామని వివరించారు.

## విశ్రాంత ఉపాధ్యాయిని అనారోగ్యంతో కన్నుమూత





**టీ నర్సాపురం, పెన్ పవర్, అక్టోబర్ 25:**
విశ్రాంత ఉపాధ్యాయిని నంబూరి దుర్గాబాయి (81) అనారోగ్యంతో కన్నుమూసారు.ఉపాధ్యాయినిగా ఆమె సేవలు చిరస్మరణీయం
పలువురి పూర్వ విద్యార్థుల, బంధుమిత్రుల సంతాపం
టీ నర్సాపురం ప్రాథమిక కొన్నత పాఠశాలలో 1976 నుండి దీర్ఘకాలికంగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేసిన నంబూరి చిన్నికృష్ణ (కృష్ణ మాస్టారు) దుర్గాబాయి దంపతులలో ఒకరైన ఉపాధ్యాయిని దుర్గాబాయి మాతంగి (81) శుక్రవారం రాత్రి చింతలపూడి లోని వారి నివాసంలో అనారోగ్యంతో మృతి చెందినట్లు వారి కుమారుడు రత్నాకర్ తెలిపారు. ఈ దంపతులు అలనాటి టి నరసాపురం ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సుపరిచితులు ప్రత్యేకించి కృష్ణ మాస్తారు విద్యార్థిని విద్యార్థులకు చదువు పైనే కాకుండా కళల పట్ల కూడా ఆసక్తిని పెంచే విధంగా ఆయన విద్యా బోధన ఉండేది 31 ఏళ్ల క్రితమే కృష్ణ మాస్టారు కాలం చేయగాశు క్రవారంరాత్రిదుర్గాబాయి గారు చనిపోయారన్న వార్త పలువురు పూర్వ విద్యార్థులను, బంధుమిత్రులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది పాఠశాల ఉపాధ్యాయులు గానే గాక అందరితో చక్కటి స్నేహ సంబంధాలు కొనసాగించేవారు. ఉపాధ్యాయులుగా పదవీ విరమణ అనంతరం వారు చింతలపూడి లో సొంత ఇల్లు నిర్మించుకుని నివసిస్తున్నారు. వారికి ఆరుగురు ఆడపిల్లలు ఏకైక కుమారుడు పెద్దవాడు రత్నాకర్, కుమార్తెలు భారతి, ఇందిరా, విశ్వశాంతి,(మెర్రీ) సుభాషిని, పద్మ, కాంచనమాల ఆడపిల్లలందరూ ఉన్నత చదువులు చదివి స్వయంకృషితో ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడ్డారు కాగా పలువురు పూర్వవిద్యార్థులు,బంధుమిత్రులు దుర్గాబాయి గారి మృతికి నివాళులర్పించి సంతాపం తెలియజేయడంతో పాటు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అక్షరం మనిషికి మంచి లక్షణాన్ని నేర్పుతుందని జీవితంలో చీకటిని పారదోలి వెలుగును నింపే ఒకే ఒక్క ఆయుధం క్రమశిక్షణతో కలిగిన చదువు మాత్రమే నని మనసా వాచా కర్మణా నమ్మి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా దిద్దిన అక్షర శిల్పి అందరితో స్నేహ సంబంధాలు కొనసాగించడంతో పాటు,వారి కుటుంబ సభ్యుల ఉన్నతికి జీవితకాలం సేవ చేసిన మానవతా మూర్తి దుర్గాబాయి లేని లోటు ఎవరూ తీర్చలేనిదని వారి సేవలు చిరస్మరణీయమని టీ నర్సాపురం కి చెందిన సామాజిక కార్యకర్త, పూర్వ విద్యార్థి, కుటుంబ మిత్రులు యస్ డి నా సర్ పాషా, ప్రముఖ కవి రచయిత పాత్రికేయులు మరీదు నాగేశ్వరరావులు కొనియాడారు.

## ధాన్యం పాలెం లో న్యాయ విజ్ఞాన సదస్సు..






**అడ్డతీగల, పెన్ పవర్ ,అక్టోబర్ 25 :** అడ్డతీగల మండలం దాన్యం పాలెం గ్రామంలో న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో శనివారం అడ్డతీగల ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎం. మురళి గంగాధర్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రజలకు మాదక ద్రవ్యాలు నిరోధక చట్టం గురించి, పోస్కో చట్టం గురించి ఆదివాసి చట్టాల గురించి, అలాగే మరికొన్ని చట్టాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. హాస్టల్లో విద్యార్థుల వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడ అసంపూర్తిగా మిగిలిపోయిఉన్న రోడ్డు, బ్రిడ్జిని చూసి సంబంధిత అధికారులు అయినా ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని,అసిస్టెంట్ ఇంజనీర్ ని వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సదస్సులో అడ్డతీగల మండల రెవెన్యూ అధికారి,ఎంఈఓ, సిడిపిఓ, ఈవోపీఆర్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అడ్డతీగల సిఐ బి.నరసింహమూర్తి ,ఎస్ఐ వినోద్ అలాగే అడ్డతీగల న్యాయవాదులు కే.ఎన్. వి రమణ, ఈ.గౌరీ శంకర్ అడ్డతీగల జడ్పిటిసి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య విద్యను ప్రైవేటుపరం చేయొద్దు





మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి

**గంగవరం, పెన్ పవర్ ,అక్టోబర్ 25:**ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి రంపచోడవరం మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి డిమాండ్ చేశారు. వైద్య విద్య ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వైసిపి చేపట్టిన కోటి సంతకాల ప్రజా సేకరణ కార్యక్రమం శుక్రవారం గంగవరంలో జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ వైద్య విద్య ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు డాక్టర్ చదువులు దక్కవని పేదలకు మెరుగైన వైద్యం అందదని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా సంతకాల సేకరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో గంగవరం మండల పార్టీ అధ్యక్షులు, ఎ? వెంకటేశ్వరరావు, గంగవరం రంపచోడవరం మండలాల ఎంపీపీ లు పల్లాల కృష్ణారెడ్డి బంధం శ్రీదేవి జడ్పిటిసిలు వెంకటలక్ష్మి , బేబీ రత్నం వైస్ ఎంపీపీ రామ తులసి, గంగాదేవి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు సిహెచ్ రఘునాథ్, మండలానికి చెందిన సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రాష్ట్ర కాపు జేఏసీకి డాక్టర్ చల్లా లక్ష రూపాయల భారీ విరాళం.




**ఆలమూరు,పెన్ పవర్,అక్టోబర్ 25:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు బలిజ జాయింట్ యాక్షన్ కమిటీకి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు లక్ష రూపాయల భారీ విరాళం అందజేశారు. ఇటీవల గుంటూరు జిల్లా కందుకూరి వద్ద జరిగిన సంఘటన నేపథ్యంలో విజయవాడ హోటల్ ఐలాపురంలో జరిగిన కాపు బలిజ సమావేశం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కాపు జేఏసీ అధ్యక్షుడు దాసరి రాముల ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కందుకూరి వద్ద జరిగిన సంఘటనలో మృతి చెందిన కాపు నాయకుడు కుటుంబానికి అండగా నిలవాలని కాపు బలిజ జేఏసీ పిలుపునిచ్చింది. ఈ పిలుపుకు స్పందించి డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు లక్ష రూపాయలు విరాళం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సమక్షంలో అందజేశారు.కాపు బలిజ జెఏసికి నిరంతరం అందుబాటులో ఉంటూ తన సహాయ సహకారాలు అందిస్తున్న డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ను ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులతో పాటు రాష్ట్ర జేఏసీ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ కందుకూరి వద్ద జరిగిన సంఘటనలో మృతి చెందిన కాపు నాయకుడు కుటుంబానికి ప్రభుత్వం రెండు ఎకరాల పొలాన్ని, 15 లక్షల రూపాయలను పరిహారం ప్రకటించడం చాలా తృప్తికరమని, ఆ ఇచ్చిన రెండు ఎకరాలు నాణ్యమైన పంట భూమి ఇవ్వాలని కోరారు. అలాగే కాపులకి ఏ సమస్య వచ్చినా రాజకీయ పార్టీల కతీతంగా అందరూ ఏకమవ్వాలని డాక్టర్ చల్లా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమంచి స్వాములు, మంచాల సాయి సుధాకర్ నాయుడు,దాసరి రాము,చందు జనార్ధన్, అర్జా రామకృష్ణ, సమతం రాము, తీలపల్లి రాఘవయ్య, రెడ్డి శేఖర్ రాయల్, సివి శివ ప్రసాదరావు, కే సంజీవరావు, చినిమిల్లి వెంకటరాయుడు, మాసాబత్తుల శ్రీను తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మూలస్థానంలో వైసీపీ కోటి సంతకాల రచ్చబండ

**ఆలమూరు, పెన్ పవర్,అక్టోబర్ 25:**వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి సూచన మేరకు మండలంలోని మూలస్థానంలో వైసీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ అధ్యక్షతన కోటి సంతకాల సేకరణకు రచ్చబండ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ వైసిపి ఇన్చార్జ్ తోరాటి రాంబాబు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, నియోజవర్గ బూత్ కన్వీనర్ నామాల శ్రీనివాస్, సర్పంచ్ గుణ్ణం రాంబాబు, మాజీ సర్పంచ్ ద్వారంపూడి దొరబాబు, జొన్నాడ గ్రామ వైఎస్ఆర్సిపి ప్రెసిడెంట్ తాడి శ్రీనివాస్ రెడ్డి(మందుల షాప్ శ్రీను), 14 వార్డ్ మెంబర్ బాలిన సూరిబాబు,మాజీ సొసైటీ చైర్మన్ నల్లి రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు తోట కొండయ్య, తోరాటి గోవిందు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మొంథా తుఫానుపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 25**: మొంథా తుఫానుపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని డిఆర్డిఎ పిడి, జగ్గంపేట మండల స్పెషల్ ఆఫీసర్ అన్నారు. శనివారం జగ్గంపేట తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 28న కాకినాడలో తుఫాను తీరం దాటుతుందని వాతావరణ శాఖ అంచనా వేసిన నేపథ్యంలో అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయరాదని తెలిసేలా ప్రతి గ్రామంలో టాం టాం వేయాలన్నారు. రైతులు వరి పంట కోతలను వాయిదా వేసుకోవాలని సమాచారం తెలపాలన్నారు. జగ్గంపేట తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్డ్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. ఇరిగేషన్ అధికారులు చెరువులు, కాలువలు వంటి నీటి వనరులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను ముందస్తు సన్నాహకా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జెవిఆర్ రమేష్, ఎంపీడీవో చంద్రశేఖర్, అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



**ఆలమూరు, పెన్ పవర్,అక్టోబర్ 25:**నాగుల చవితి వేడుకలు ఆలమూరు మండలంలో శనివారం ఎంతో భక్తితో నిర్వహించారు. గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున పొలాల్లో ఉండే పుట్టల వద్దకు వెళ్లి పూజలు నిర్వహించారు. ముఖ్యంగా చెముడులంక శ్రీ విజయ దుర్గ చంటి బిడ్డల తల్లి అమ్మవారు, శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్ల ఆలయం వద్ద శ్రీసంతాన నాగమ్మ తల్లి పుట్ట వద్ద నాగుల చవితి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగ దేవత పుట్ట వద్ద తెల్లవారు జామునుంచే భక్తుల సందడి కనిపించింది. పుట్టలో పాలు పోసి చల్లగా కాపాడాలంటూ వేడుకున్నారు. అధిక సంఖ్యలో స్థానికులు విచ్చేసి మొక్కిన మొక్కులు తీర్చుకొని వెళ్లారు. అలాగే ఇక్కడ మొక్కుకుని సంతానం కలిగిన దంపతులతో పాటుగా యువతి, యువకులు అధిక సంఖ్యలో రావడం విశేషం. చిన్నారులను పుట్ట వద్ద కూర్చోబెట్టి బూరెల వసంతం నిర్వహించారు. అనంతరం వారంతా ఆనంద కేరింతలతో బాణాసంచా కాల్చారు. దీంతో ఆలయ నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ ఏర్పాట్లు చేశారు.

# దుగ్గుదుర్రులో వైసీపీ నాయకులను పరామర్శించిన మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణ





**కాజులూరు, పెన్ పవర్, అక్టోబర్ 25:**కాజులూరు మండలం దుగ్గుదుర్రు గ్రామంలో శనివారం మాజీ మంత్రి, రాజమహేంద్రవరం వైసీపీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పర్యటించారు. పితృవియోగంతో దుఃఖంలో ఉన్న ఇద్దరు వైసీపీ నాయకుల కుటుంబాలను ఆయన పరామర్శించారు.సామాజిక సేవలో విశేష కృషి చేసిన రేమళ్ళ మురళీధర్ ఇటీవల మృతి చెందడంతో, ఆయన చిత్రపటానికి వేణుగోపాలకృష్ణ నివాళులు అర్పించారు. ఆలయ ధ్వజస్థంభాల ఏర్పాటు, రామా లయాల నిర్మాణం,అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొని పలు పుర స్కారాలు అందుకున్న మురళీధర్ సేవలను ఆయన ప్రశంసించారు. అంతేకాక, అదే గ్రామానికి చెందిన ఆర్యావటం మదర్ ఇంటిగ్రల్ బీఈడీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్, వైసీపీ నాయకుడు పోతు శ్రీనివాసు తండ్రి సత్యం ఇటీవల మృతిచెందడం పట్ల విచారం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ రైతు విభాగ కన్వీనర్ రేమళ్ళ చిట్టియ్యదొర, వైసీపీ నాయకులు దంగేటి అరుణ్ కుమార్, మాత నూకరావు, వాసంశెట్టి రమణ, ఎం.చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 25:**నాగుల చవితి వేడుకలు ఆలమూరు మండలంలో శనివారం ఎంతో భక్తులతో నిర్వహించారు. గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున పొలాల్లో ఉండే పుట్టల వద్దకు వెళ్లి పూజలు నిర్వహించారు. ముఖ్యంగా లంక గ్రామాలైన చెముడులంక, మడికి,చొప్పెల్ల, బడుగువానిలంక, మూలస్థాన అగ్రహారం, అలాగే పెదపళ్ళ, ఆలమూరు,జొన్నాడ,కలవచర్ల తదితర గ్రామాలలో ఉదయం నుంచి పొలాల వద్ద నాగుల చవితి సందడి నెలకొంది.చెముడులంక జాతీయ రహదారి చెంతనున్న చంటి బిడ్డల తల్లి ఆలయం వద్ద గల నాగేంద్ర స్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 25**: జగ్గంపేట మండలంలో నాగుల చవితి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట-గోకవరం రోడ్డు లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేపట్టారు. అదేవిధంగా తోటల్లోని, పొలాల గట్లపై ఉన్న పుట్టలో పాలు పోసి గుడ్డులు వేసి వివిధ రకాల నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. మధ్యాహ్నం కుటుంబీకులంతా కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. సాయంత్రం వరకు అక్కడే సందడి చేశారు. అదేవిధంగా మల్లేపల్లిలో నాగేంద్రుడి పుట్ట వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

# నాగేంద్రుని పుట్టల వద్ద విశిష్ట పూజలు చేసి తరించిన భక్తులు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 25:** నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగేంద్రుని పుట్టల వద్ద విశిష్ట పూజలు చేసి భక్తులు తరించారు. వ్యవసాయ ప్రధాన కుటుంబాలు ఎక్కువగా నివసించే ఏలేశ్వరం మండలంలో నాగుల చవితి వేడుకలను భక్తులు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసంలో నాలుగో రోజున వచ్చే పర్వదినం నాగుల చతుర్థి. గ్రామాల్లో ఊరు చివర్లలో గల ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన పుట్టల వద్దకు సకుటుంబ సమేతంగా నాగేంద్రుని పూజించేందుకు భక్తులు బారులు తీశారు. దీంతో ఏలేశ్వరం పట్టణంలో పురవీధులు భక్తుల రాకపోకలతో పండగ వాతావరణం ఏర్పడింది. పలు వ్యవసాయ కుటుంబాలు తమ సొంత వ్యవసాయ క్షేత్రాల్లో కుటుంబ సమేతంగా వెళ్లి ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన పుట్టల్లో నాగేంద్రుడు కొలువై ఉంటాడని భక్తుల విశ్వాసం. ఈ మేరకు వ్యవసాయ క్షేత్రాల్లో పుట్టలను విశేషంగా అలంకరించి, నాగేంద్రుడు కి ధూప దీప నైవేద్యాలతో భక్తి ప్రపత్తులతో పూజించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నాగేంద్రుని పుట్టల వద్ద పిల్లాపాపలతో బాణ సంచా కాలుస్తూ ఆనందోత్సాహాల మధ్య నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. అలాగే మండలంలో పలు శివాలయాల్లో, సుబ్రహ్మణ్యస్వామి గుడి ప్రాంగణాల్లో భక్తుల సౌకర్యార్థం కృత్రిమంగా ఏర్పర్చిన పుట్టలకు భక్తులు విశేషంగా పూజలు చేసి, ఆలయాల్లో నెలకొని ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని దర్శనం చేసుకుని విశేషంగా పూజలు అందించారు.



# ఘనంగా నాగుల చవితి వేడుకలు



**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 25 :** మండలంలో శనివారం ప్రతి గ్రామంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నాగుల చవితి సందర్భంగా భక్తులుగా అనుకూలంగా ఉన్న పుట్టల వద్ద నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజించారు. పుట్టలను పసుపు కుంకుమ పూలతో అలంకరించారు. కుటుంబ సభ్యులకు ఎటువంటి ఆపదలు కలగకుండా చల్లగా చూడాలని నాగదేవతకు పూజలు జరిపారు. నాగుల చవితి స్పెషల్ గా చిమ్మిలి, చలిమిడి,వడపప్పు, తాటి టెంకల గుంజు, కోడిగుడ్డు, పాలు పుట్ట కలుగులలో వేసి నాగన్న ఆరగించని మొక్కుకున్నారు. భారీ సంఖ్యలో టపాసులు కాల్చారు.

# మంతా తుఫాను పట్ల రైతులు పలు జాగ్రత్తలు పాటించాలి



**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 25:**ఈ నెల 26,27,28,29 తేదీలలో నాలుగు రోజులపాటు రానున్న మంతా తుఫాను పట్ల రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి సూచించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ కోతకు సిద్ధంగా ఉన్న రైతులు తుఫాను కారణంగా వారం రోజుల పాటు కోతలు వాయిదా వేసుకోవాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా పొలంలో నీరు చెరితే వెంటనే నీటిని కాలువలు ద్వారా బయటకు పంపించాలని సూచించారు. భారీ వర్షాల వలన గాలులు వలన చేను నేలను తాకితే దుబ్బులను పైకి లేపి కట్టలుగా కట్టుకోవాలన్నారు.ఒకవేళ గింజలు తడిస్తే రంగు మారకుండా తెగుళ్ల శోకకుండా ఉండేందుకు లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం లేదా రెండు గ్రాముల కార్బెండిజం మాంకోజన్ మందును లేదా 1 ఏంల్ ప్రోపీకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలని రైతులకు సూచించారు.

# నాగుల చవితి సందర్భంగా గొల్లపాలెంలో నాగేంద్రుడికి విశేష పూజలు



**కాజులూరు, పెన్ పవర్, అక్టోబర్ 25:**కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలోని కొళాయి ట్యాంక్ సమీపంలో నాగుల చవితి సందర్భంగా శనివారం ఉదయం మహిళలు భక్తిశ్రద్ధలతో నాగేంద్రుడి పుట్ట వద్ద పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి భక్తులు పుట్ట చెట్టు ప్రదక్షిణలు చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నాగదేవతను పూజిస్తే కోర్కెలు తీరుతాయనే విశ్వాసంతో భక్తులు పుట్టలో పాలు పోసి అభిషేకాలు చేశారు. ఈ విధంగా పూజిస్తే పాపాలు పోయి శుభ ఫలితాలు కలుగుతాయని భక్తులు నమ్ముతున్నారు.పలుచోట్ల పాముల పుట్ట వద్ద దీపారాధన, నైవేద్యాలు సమర్పిస్తూ గ్రామ ప్రజలు భక్తిప్రధానంగా నాగుల చవితిని జరుపుకున్నారు.

# గోదావరిలో ఉధృతి.. అమ్మవారి దర్శనాలు నిలిపివేత




**దేవీపట్నం,పెన్ పవర్,అక్టోబర్25:** గోదావరి నదిలో వరద నీరు భారీగా పెరగడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం గొందూరు గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభూ శ్రీ గండి పోశమ్మ అమ్మవారి ఆలయ పరిసరాలు పూర్తిగా వరద నీరు, బురదతో నిండిపోయాయి. గోదావరి ఉధృతి కారణంగా భక్తుల రాకపోకలు ప్రమాదకరంగా మారినందున శ్రీ అమ్మవారి దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేయాలని దేవదాయ ధర్మదాయ శాఖ ప్రకటించింది. భక్తులు తిరిగి దర్శనానికి అనుమతించే తేదీని తరువాత ప్రకటిస్తామని కార్యనిర్వహణాధికారి కె. వెంకటేశ్వరరావు తెలిపారు. గోదావరి నది అతి వేగంగా ప్రవహిస్తోందని, ఫోటోలు, సెల్ఫీలు లేదా ఇతర అవసరాల కోసం నది ఒడ్డులకు వెళ్లరాదని ఆయన భక్తులను హెచ్చరించారు.



## వైసీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రాంజీకి సత్కారం




**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 25:** వైసీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా తోట రాంజీ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను శనివారం జగ్గంపేట వైసీపీ కార్యాలయంలో వైసీపీ జగ్గంపేట మండల అధ్యక్షుడు రావుల గణేష్ రాజా ఘనంగా సత్కరించారు. తోట రాంజికి శాలువా కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఆయన మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి మరల జగ్గంపేటలో వైసీపీ జెండా ఎగురవేయాలని ఆకాంక్షించారు.

## నవంబర్ 9న కాకినాడలో శెట్టిబలిజ కార్తీక వన సమారాధన: మంత్రి సుభాష్ పోస్టర్ ఆవిష్కరణ

- జాతి సమైక్యతకు వన సమారాధనలు దోహదం
- దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు కొనసాగిస్తాం





**కాకినాడ, పెన్ పవర్,అక్టోబర్ 25:**
శెట్టిబలిజల ఐక్యత, అభ్యున్నతి కోసం జరుపుకునే కార్తీక వన సమారాధనలు జాతి సమైక్యతకు బాటలు వేస్తాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం సాయంత్రం కాకినాడ సుబ్బయ్య హొటల్ సమీపంలో ఉన్న శెట్టిబలిజల కమ్యూనిటీ హాల్లో జిల్లా అధ్యక్షుడు చొల్లంగి వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని ఆయన వెల్లడించారు. ఇతర జాతులను గౌరవిస్తూ, శెట్టిబలిజల అభివృద్ధికై సంఘీయులంతా కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరాన్ని మంత్రి సుభాష్ నొక్కిచెప్పారు. శెట్టిబలిజలంతా కుటుంబ సమేతంగా సంవత్సరా నికి ఒకసారి ఆత్మీయ సమ్మేళనం రూపంలో కలుసుకోవడం ఆనవాయితీగా వస్తోందని గుర్తు చేశారు. శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలను సాధించే దారిలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి శెట్టిబలిజల సన్నాహక కమిటీ నవంబర్ 9న కాకినాడ మెక్లరిన్ హైస్కూల్లో వన సమారాధన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలనే నిర్ణయం తీసుకుంది. అలాగే నవంబర్ 16న అమలాపురంలో కూడా వన సమారాధన జరుగనుంది. పార్టీలకు అతీతంగా శెట్టిబలిజలు అందరూ పెద్దఎత్తున హాజరై జాతి ఐక్యతను చాటాలని శెట్టిబలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు చొల్లంగి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. కార్యక్రమం ప్రారంభంలో దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం మంత్రి సుభాష్, శెట్టిబలిజ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబులను సంఘ ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కుడిపూడి చిట్టిబాబు, సివిల్ సప్లైస్ డైరెక్టర్ కడలి ఈశ్వరి, నురుకుర్తి వెంకటేశ్వరరావు, డా. చప్పిడి వెంకటేశ్వరరావు, పెంకే శ్రీనివాస బాబా, గుత్తుల శ్రీనివాస్, వాసంశెట్టి రాజేశ్వరరావు, వాసంశెట్టి ఆంజనేయులు, రెడ్డిపల్లం రాజు, పాలిక చిరంజీవి, పితాని వెంకటేశ్వరరావు, రాయుడు దుర్గ, నక్షత్ర తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జనార్ధన స్వామివారికి తొలిహారతి



**ఆలమూరు, పెన్ పవర్,అక్టోబర్ 25:** నారద మహర్షి ప్రతిష్టిత నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయంలో శనివారం సందర్భంగా స్వామివారికి ప్రాతఃకాలంలో సుప్రభాత సేవ నిర్వహించి, తొలి హారతి సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి

## తుపాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మండల ఎమ్మార్వో అంకం శ్రీనివాస్**

**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 25:** వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం రాబోయే ఐదు రోజులు తుఫాను తీవ్రత ఎక్కువగా ఉండునని హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. ఈనెల 27 28 తేదీల్లో తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉండునని 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వేస్తాయని మరియు అధిక వర్షాలు కురుస్తాయని సమాచారం ఈనేపాధ్యంలో మండలంలోని ఉన్న ప్రజలు దూర ప్రయాణాలు చేయవద్దని ఇంటి వద్దనే ఉండమని ప్రజలు ఎవరు గోదావరి నది పరిసరాలకు వెళ్ళవద్దని చెరువులు వద్దకు వెళ్లవద్దని సూచించారు. తుఫాను తీవ్రత వల్ల కరెంటు ఇబ్బంది కలిగి త్రాగునీరు ఇబ్బంది కలగకుండా ప్రజలు త్రాగునీరు నిల్వ చేసుకోవాలని పశువులకు పశుగ్రాసము నిల్వ చేసుకోవాల్సిందిగా వైశాయ శాఖ అధికారులు సూచన మేరకువరి కోత కోసిన రైతులు ధాన్యం తడవకుండా భద్రపరచుకోవాల్సిందిగా ప్రజలకు రైతులకు ముందస్తుగా తెలియజేస్తున్నామని అన్నారు. పై పరిస్థితుల దృష్ట్యా సీతానగరం తాసిల్దార్ కార్యాలయం నందు కంట్రోల్ రూమ్9177096888 ఏర్పాటు చేయడమైనదని ప్రజలు ఏమైనా ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ కు కాల్ చేసి తెలియజేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏపీ డి రామ్ ప్రసాద్, ఎంపీడీవో యం. భారతి , ట్రైనింగ్ ఎస్సై బి. సురేష్, మండల స్థాయి అధికారులు కోరారు.

## పెంటపాడు బ్రిడ్జి వద్ద డివైడర్‌ను ఢీకొన్న బైక్



**యువకుడు అక్కడికక్కడే మృతి**

**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 25 :-** చింతపల్లి మండలం పెంటపాడు ఐటిఐ సమీపంలో బ్రిడ్జి దగ్గర శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలోవాసిరెడ్డి దావీదు (27) ప్రాణాలు కోల్పోయాడు. అడ్డతీగల మండలం సోములపాడు గ్రామానికి చెందిన దావీదు గత కొంతకాలంగా గూడెంకొత్త వీధి మండలం సురవరం గ్రామంలో చంద్రు లక్ష్మణరావు అత్తమామల వద్దే ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం సమీప బంధువు చావు ఇంటికి వెళ్లి తిరిగి సురవరం గ్రామానికి వచ్చి కుటుంబ సభ్యులు స్నానం చేసి చింతపల్లి వెళ్ళు అని చెప్పినా, వినకుండా చింతపల్లి రావడం , చిన్న కుమారుడు కోసం సైకిల్ కొని, తిరుగు ప్రయాణంలో బైకు ముందు భాగంలో పెట్టుకోవడంతో బైక్ హ్యాండిల్ తిరగకపోవడంతో పెంటపాడు-రింతాడ గ్రామాల మధ్యనున్న బ్రిడ్జి వద్ద ద్విచక్రవాహనం డివైడర్‌ను బలంగా ఢీకొట్టాడు. దావీదుకు తీవ్రమైన తలగాయాలు అయ్యాయి. అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సమయంలో మద్యం సేవించి ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మద్యం మత్తులో అధిక వేగమే ప్రమాదానికి కారణమై ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చింతపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్యతో పాటు మూడు సం,, కుమారుడు ఉన్నారు అకస్మిక మరణంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. సురవరం గ్రామం అంతటా శోకసంద్రం వ్యాపించింది

### మొంథా తుఫాన్ పట్ల

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...





**మండల తాసిల్దార్ ఏ.వేణుగోపాల్...**

**మండల అభివృద్ధి అధికారి ఎం.సత్య శ్రీనివాస్....**

**నాతవరం పెన్ పవర్ (అక్టోబర్ 25):** మొంథా తుఫాన్ పట్ల మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ ఏ వేణుగోపాల్, ఎంపీడీవో ఎం సత్య శ్రీనివాస్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో గల మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలో గల పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు,సచివాలయ ఉద్యోగులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26 నుంచి మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని తెలిపారు. గ్రామాల్లో వర్షాలు వల్ల ఏర్పడిన నష్టాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారి దృష్టికి సమాచారం అందించాలన్నారు. ఎటువంటి ఆస్తి ప్రాణష్టం జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయవలసిన అవసరం ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ టీవీ ఎల్ రాజు, మండల పరిషత్ ఏవో పి. పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం చెరువులు సముద్ర సోయగం వర్షాల వరం తో ఊరంతా ఉల్లాసం






**పద్మనాభం,పెన్ పవర్, అక్టోబర్ 25 :** ఇటీవలి భారీ వర్షాలు మండలంలోని చెరువులకు కొత్త ఊపిరినిచ్చాయి. పలు గ్రామాల చెరువులు నిండుకుండలా నీటితో ఉప్పొంగి, చంద్ర కాంతిలో సముద్ర సోయగాన్ని తలపిస్తు న్నాయి. గ్రామాలు కళకళలాడుతుండగా, చెరు వుల ఒడ్డున నిలబడి చూసే ప్రతివారికీ అపూ ర్వ దృశ్యంగా అనిపిస్తోంది. రెడ్డిపల్లి, పొట్నూరు రహదారి పక్కన ఉన్న నూక మామిడికాయ చెరువు ఇప్పుడు పర్యాటక ఆకర్షణలా మారిం ది. పొంగిపొర్లే నీరు, మెరిసే చంద్ర కాంతి, చుట్టు పక్కల పచ్చదనం కలసి అద్భుత దృశ్యాన్ని సృష్టిస్తున్నాయి. గ్రామస్తులు చెబుతున్నట్లుగా, ఇంత నిండుగా చెరువు కనిపించడం ఎన్నో ఏళ్ల తరువాతి విషయం.
వర్షాల ఆశీర్వాదంతో పల్లె ప్రదేశాలు మళ్లీ జీవం తో నిండిపోతున్నాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## సెంచరీతో హొరెత్తించిన రోహిత్, కోహ్లీ హాఫ్ సెంచరీ.. మూడో వన్డేలో ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించిన ఇండియా




**హైదరాబాద్ పెన్ పవర్:** తొలి రెండు వన్డేలు ఓడిపోయి సిరీస్ కోల్పోయిన ఇండియా మూడో వన్డేలో చెలరేగి ఆడింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అదరగొట్టి ఆతిధ్య ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించింది. శనివారం (అక్టోబర్ 25) సిడ్నీ వేదికగా ముగిసిన ఈ మ్యాచ్ లో 9 వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్ లో మొదటి గెలుపు రుచి చూశారు. 237 పరుగుల ఛేజింగ్ లో రోహిత్ శర్మ (121) సెంచరీతో అదరగొడితే.. విరాట్ కోహ్లీ (74) హాఫ్ సెంచరీతో రాణించాడు. దీంతో మూడు మ్యాచ్ ల సిరీస్ ను ఆస్ట్రేలియా 2-1 తేడాతో గెలుచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. లక్ష్య ఛేదనలో ఇండియా 38.3 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 237 పరుగులు చేసి గెలిచింది. 237 పరుగుల సాధారణ టార్గెట్ తో బరిలోకి దిగిన ఇండియాకు ఓపెనర్లు శుభమాన్ గిల్, రోహిత్ శర్మ సూపర్ స్టార్ట్ ఇచ్చారు. ఆసీస్ బౌలర్లపై ఆరంభం నుంచే ఎదురు దాడికి దిగుతూ పరుగుల వరద పారించారు. తొలి వికెట్ కు గిల్, రోహిత్ 69 పరుగులు జోడించారు. గిల్ ను ఎట్టకేలకు హేజల్ వుడ్ ఔట్ చేసి తొలి వికెట్ తీశాడు. ఈ సమయంలో రోహిత్ కు జత కలిసిన కోహ్లీ జట్టును ముందుకు తీసుకెళ్లారు. ఎలాంటి తడబాటు లేకుండా స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశారు. ఈ క్రమంలో మొదట రోహిత్.. ఆ తర్వాత కోహ్లీ తమ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. వీరిద్దరూ క్రీజ్ లో పాతుకుపోవడంతో ఆసీస్ వీరి జోడీ విడగొట్టలేకపోయింది. ఉన్నంత సేపు వేగంగా ఆడిన రోహిత్ శర్మ 105 బంతుల్లో 100 పరుగుల మార్క్ అందుకున్నాడు. హిట్ మ్యాన్ ఇన్నింగ్స్ లో 11 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. అంతర్జాతీయ క్రికెట్ లో రోహిత్ కు ఇది 50 వ సెంచరీ కావడం విశేషం. వన్డే కెరీర్ లో ఇది 33 వ శతకం కావడం విశేషం.

**బ్యాటింగ్ లో ఆస్ట్రేలియా విఫలం:**

ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. 56 పరుగులు చేసిన మాట్ రెన్షా టాప్ స్కోరర్ గా నిలిచాడు. కెప్టెన్ మిచెల్ మార్ష్ (41), షార్ట్ (30), ట్రావిస్ హెడ్ (29) రాణించారు. ఇండియా బౌలర్లలో హర్షిత్ రానా నాలుగు వికెట్లు పడగొట్టాడు. సుందర్ రెండు.. అక్షర్, కుల్దీప్, సిరాజ్, ప్రసిద్ కృష్ణ తలో వికెట్ తీసుకున్నారు.

ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఆస్ట్రేలియా మొదట బ్యాటింగ్ చేయాలనే నిర్ణయం తీసుకుంది. ఆసీస్ కు ఓపెనర్లు మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్ మంచి ఆరంభం ఇచ్చారు. భారత బౌలర్లపై ఆధిపత్యం చూపిస్తూ బౌండరీలతో రెచ్చిపోయారు. తొలి వికెట్ కు 61 పరుగులు జోడించి అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని సిరాజ్ విడగొట్టాడు. ఆఫ్ స్టంప్ కు దూరంగా విసిరిన బంతిని ఆడిన హెడ్ పాయింట్ లో ప్రసిద్ కృష్ణకు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. కాసేపటికే మార్ష్ ను అక్షర్ పటేల్ బౌల్డ్ చేశాడు. హాఫ్ సెంచరీ చేసి ఊపు మీద కనిపించిన రెన్షాను సుందర్ ఎల్బీడబ్ల్యూ రూపంలో పెవిలియన్ కు పంపాడు.

124 పరుగుల వద్ద ఆస్ట్రేలియా మూడో వికెట్ కోల్పోయింది. ఈ దశలో క్యారీ, షార్ట్ కలిసి ఇన్నింగ్స్ ను ముందుకు నడిపించారు. నాలుగో వికెట్ కు 59 పరుగులు జోడించి జట్టుకు భారీ స్కోర్ అందించే ప్రయత్నం చేశారు. అయితే శ్రేయాస్ అయ్యర్ పట్టిన ఒక స్టన్నింగ్ క్యాచ్ కు క్యారీ ఔటయ్యాడు. ఇక్కడ నుంచి ఆసీస్ వరుసగా వికెట్లను కోల్పోతూ వచ్చింది. మిచెల్ ఓవెన్, మిచెల్ స్టార్క్, మాథ్యూ షార్ట్ స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. నాథన్ ఎల్లిస్ (16), కూపర్ కొన్నోల్లీ (23) సహకారంతో ఆస్ట్రేలియా 230 పరుగుల మార్క్ అందుకుంది. మరో నాలుగు ఓవర్ల ఆట ఉన్నపటికీ 46 ఓవర్లో హర్షిత్ రాణా రెండు వికెట్లు తీసి ఆసీస్ ఇన్నింగ్స్ ను ముగించాడు.

## వెనక్కి పరిగెడుతూ ఒడిసి పట్టేశాడు.. స్టన్నింగ్ క్యాచ్ పట్టి గాయపడిన అయ్యర్



**హైదరాబాద్ పెన్ పవర్:** సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో వన్డేలో టీమిండియా వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ అద్భుతమైన ఫీల్డింగ్ తో అబ్బురపరిచారు. శనివారం (అక్టోబర్ 25) ప్రారంభమైన ఈ నామమాత్రపు వన్డేలో అయ్యర్ పట్టిన స్టన్నింగ్ క్యాచ్ కు ఫిదా కావాల్సిందే. హర్షిత్ రానా వేసిన ఇన్నింగ్స్ 34 ఓవర్ నాలుగో బంతిని ఆసీస్ వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ బ్యాట్ ఎడ్జ్ తీసుకొని బాల్ గాల్లోకి లేచింది. బ్యాక్‌వర్డ్ పాయింట్ లో ఫీల్డింగ్ చేస్తున్న శ్రేయాస్ అయ్యర్ వెనక్కి వేగంగా పరిగెత్తాడు. అసాధ్యమనుకున్న క్యాచ్ ను డైవ్ చేస్తూ అందుకున్నాడు.

స్టన్నింగ్ క్యాచ్ పట్టి ఆశ్చర్యానికి గురి చేసిన అయ్యర్ గాయపడ్డాడు. డైవ్ చేసినప్పుడు అతని భుజం నేలకు బలంగా తాకింది. దీంతో నొప్పితో కాసేపు విలవిల్లాడాడు. నొప్పి ఎక్కువగా ఉండడంతో గ్రౌండ్ వదిలి వెళ్ళాడు. శ్రేయాస్ స్టన్నింగ్ క్యాచ్ తో ఆస్ట్రేలియా నాలుగో వికెట్ కోల్పోయింది. క్యారీ 24 పరుగుల వద్ద ఔటవ్వడంతో పాటు నాలుగో వికెట్ కు 59 పరుగుల భాగస్వామ్యానికి తెర పడింది. అయ్యర్ గాయంపై ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు. ఒకవేళ శ్రేయాస్ బ్యాటింగ్ కు రాకపోతే ఇండియా 10 మందితోనే ఆడాల్సి ఉంటుంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఇండియా టాస్ ఓడిపోయి మొదట బౌలింగ్ చేస్తుంది. మొదట బ్యాటింగ్ చేస్తున్న ఆస్ట్రేలియా ప్రస్తుతం 40 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. ఆరంభంలో టీమిండియా బౌలర్లు తడబడినప్పటికీ మిడిల్ ఓవర్స్ లో పుంజుకున్నారు. ఆస్ట్రేలియాను 250 పరుగుల లోపే కట్టడి చేసే అవకాశం కనిపిస్తుంది. మాట్ రెన్షా 56 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. కెప్టెన్ మిచెల్ మార్ష్ 41 పరుగులు చేసి రాణించాడు. ఇండియా బౌలర్లలో సుందర్, హర్షిత్ రానా రెండు వికెట్లు పడగొట్టాడు. అక్షర్, కుల్దీప్, సిరాజ్ తలో వికెట్ తీసుకున్నారు.

## సిడ్నీ వన్డేలో సెంచరీతో చెలరేగిన రోహిత్ శర్మ.. అంతర్జాతీయ క్రికెట్‌లో 50వ శతకం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో వన్డేలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సెంచరీతో చెలరేగాడు. హిట్ మ్యాన్ అంటే ఏంటో.. తనపై విమర్శలు వస్తే బ్యాట్ తో ఎలా జవాబిస్తాడో మరోసారి నిరూపించాడు. శనివారం (అక్టోబర్ 25) సిడ్నీ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ లో 105 బంతుల్లో 100 పరుగుల మార్క్ అందుకున్నాడు. హిట్ మ్యాన్ ఇన్నింగ్స్ లో 11 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. అంతర్జాతీయ క్రికెట్ లో రోహిత్ కు ఇది 50 వ సెంచరీ కావడం విశేషం. వన్డే కెరీర్ లో ఇది 33 వ శతకం కావడం విశేషం. 236 పరుగుల ఛేజింగ్ లో రోహిత్ ఆరంభం నుంచి దూకుడుగా ఆడాడు. ఎలాంటి తడబాటు లేకుండా అద్భుతమైన స్ట్రైక్ రేట్ తో పరుగులు రాబట్టాడు. తొలి వికెట్ కు గిల్ తో కలిసి 69 పరుగులు భాగస్వామ్యాన్ని నెలకొల్పిన రోహిత్.. ఆ తర్వాత విరాట్ కోహ్లీతో కలిసి సెంచరీకి పైగా భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. రెండో వన్డేలో హాఫ్ సెంచరీతో సత్తా చాటిన రోహిత్.. మూడో వన్డేలో ఏకంగా సెంచరీతో చెలరేగడం విశేషం. ఈ సెంచరీతో రోహిత్ శర్మ రిటైర్మెంట్ పై వార్తలకు చెక్ పడడం ఖాయం.

టీ20 ఫార్మాట్ లో 5 సెంచరీలు చేసిన రోహిత్.. వన్డేల్లో 33.. టెస్టుల్లో 12 సెంచరీలు ఉన్నాయి. అంతర్జాతీయ క్రికెట్ లో 50 సెంచరీలు పూర్తి చేసుకున్న పదో ప్లేయర్ గా రికార్డులకెక్కాడు. ఆస్ట్రేలియాపై వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్ గా రోహిత్ మరో రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. 9 సెంచరీలతో సచిన్ తో కలిసి అగ్ర స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం వన్డే ఫార్మాట్ మాత్రమే ఆడుతున్న రోహిత్ వన్డేల్లో కోహ్లీ, సచిన్ తర్వాత అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్ గా కొనసాగుతున్నాడు.

# సాంప్రదాయంగా ఆకట్టుకుంటున్న రుక్మిణీ వసంత్!







అదృష్టం అనేది ఎప్పుడు ఎవరి తలుపు ఎలా తడుతుందో చెప్పడం అసాధ్యం. అందుకే ఆ అదృష్టం పట్టినప్పుడే సద్వినియోగం చేసుకోవాలని పెద్దలు కూడా చెబుతూ ఉంటారు. ఈ క్రమంలోనే తన అద్భుతమైన నటనతో ఏకంగా వరుసగా పాన్ ఇండియా చిత్రాలలో అవకాశాలు అందుకుంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది రుక్మిణీ వసంత్. 2024లో 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. ఇటీవల రిషబ్ శెట్టి దర్శకత్వంలో వచ్చిన 'కాంతార' సీక్వెల్ 'కాంతార చాప్టర్ 1' లో హీరోయిన్ గా అవకాశం అందుకొని భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది.ముఖ్యంగా తన అందంతోనే కాదు నటనతో అందరినీ అబ్బురపరిచిన ఈమె.. కొన్ని కొన్ని సన్నివేశాలలో హీరో రిషబ్ శెట్టి కంటే కూడా అద్భుతంగా నటించి అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమా ఇచ్చిన క్రేజ్ తో ఈమె లెవెల్ భారీగా పెరిగిపోయింది అనడంలో సందేహం లేదు.

ఇందులో సాంప్రదాయంగా మహారాణి కనకావతీ పాత్రలో అద్భుతంగా ఒదిగిపోయింది. అయితే అలాంటి ఈమె తాజాగా సోషల్ మీడియాలో యాక్టివ్ అయిపోయిందని చెప్పవచ్చు. అందులో భాగంగానే ఇంస్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలు షేర్ చేయగా అందులో అందరి దృష్టిని ఆకర్షించింది అని చెప్పవచ్చు.

అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా పూజా కన్నన్ డిజైన్ చేసిన పర్పుల్ కలర్ లెహంగా ధరించి తన అందాలతో మరొకసారి మెస్మరైజ్ చేసింది. దీనికి కాంబినేషన్లో కలంకారీ తో డిజైన్ చేసిన పైటతో తన మేకోవర్ను ఫుల్ ఫిల్ చేసింది. పగడాలు పొదిగిన సింపుల్ జువెలరీ తో తన అందాన్ని మరింత రెట్టింపు చేసిందని చెప్పవచ్చు. మొత్తానికైతే పర్పుల్ కలర్ లెహంగాలో చాలా సాంప్రదాయంగా కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది రుక్మిణి వసంత్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.రుక్మిణి వసంత్ సినిమాల విషయానికి వస్తే.. రక్షిత్ శెట్టి హీరోగా హేమంత్ ఎం రావు దర్శకత్వంలో వచ్చిన 'సప్త సాగరాలు దాటి' అనే చిత్రంతో లైమ్ లైట్ లోకి వచ్చింది ఈ ముద్దుగుమ్మ. ఇకపోతే తమిళంలో ఎస్ అనే చిత్రంలో నటించిన ఈమె.. ఆ తర్వాత ఏ. ఆర్.మురగదాస్ దర్శకత్వంలో శివ కార్తికేయన్ హీరోగా నటించిన మదరాసి సినిమాలో హీరోయిన్గా నటించింది. ఈ సినిమా ఈ ఏడాది సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ అనుకున్నంత స్థాయిలో సక్సెస్ కాలేదు. ప్రస్తుతం మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా చేస్తున్న డ్రాగన్ సినిమాలో హీరోయిన్గా అవకాశం అందుకుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

1994 డిసెంబర్ 10న కర్ణాటకలోని బెంగళూరులో కన్నడ మాట్లాడే కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి కల్నల్ వసంత్ వేణుగోపాల్. భారతదేశ అత్యున్నత శాంతి కాల సైనిక అలంకరణ అయిన అశోక చక్ర కర్ణాటక రాష్ట్రం నుండి పొందిన మొదటి వ్యక్తిగా పేరు దక్కించుకున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com